విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

బుధవారం 26 నవంబరు 2025 | 8 పేజీలు



- పద్మపుష్కరిణిలో పవిత్ర స్నాన ఘట్టం
- శ్రీవారి కానుక కమలముల హారం, వజ్రాల అడ్డిగ
- భక్తుల కోసం పటిష్ఠ ఏర్పాట్లు,
- అభినందించిన టీటీడీ చైర్మన్

వైభవంగా..
పంచమీ తీర్థం

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం జరిగిన పంచమీ తీర్థం (చక్రస్నానం) అశేష భక్తజన సందోహం మధ్య టీటీడీ అంగరంగ వైభవంగా నిర్వహించారు. పద్మపుష్కరిణిలో వేలాది మంది భక్తులు పవిత్ర స్నానం ఆచరించి ఆధ్యాత్మిక పరవశాన్ని పొందారు. టీటీడీ చైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు మాట్లాడుతూ.., లక్షలాది భక్తుల సమూహంలో పంచమీ తీర్థ మహోత్సవం విజయవంతంగా, వైభవోపేతంగా జరిగినట్లు తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. అధికారులు, భద్రతా సిబ్బంది, పోలీసులు, శ్రీవారి సేవకులు,

2 లో

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల..
అవినీతిని ఎండగట్టాలి

- మతాలు ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతున్న బిజెపి
- స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. హరినాథ్ రెడ్డి

వార్త మెయిన్‌లో

నాపై దుష్ట చతుష్టయం కుట్ర చేశారు

- టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి సిటీ : తనకు ఎలాంటి సంబంధం లేని టిటిడి పరకామణి కేసులో దుష్ట చతుష్టయం కుట్రపన్ని ఇరికిస్తోందని టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. పరకామణి కేసులో సిఐడి విచారణకు హాజరైన భూమన కరుణాకర్ రెడ్డి మంగళవారం మీడియాతో మాట్లాడుతూ..." ఈ కేసుకు, తనకి భూమికి, నక్షత్ర మండలానికి ఉన్నంత వ్యత్యాసం ఉంది.నన్ను ఈ కేసులో ఇరికించాలని నారా లోకేష్, బీఆర్ నాయుడు, వర్ల రామయ్య, భానుప్రకాశ్, పట్టాభిలు దుష్టచతుష్టయం గా మారి కుట్రలు చేస్తున్నారు. తనపై కచ్చితంగా విచారణ చెయ్యాలని అధికారులపై వత్తిడి చేసారు. అందుకే సిఐడి అధికారులు తనను విచారణకు పిలిచారు "అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినప్పటికీ తాను అధికారులకు సహకరిస్తున్నారని, అయితే సంబంధం లేని ప్రశ్నలు వేస్తూ ఇబ్బంది పెడుతున్నారు అంటూ పేర్కొనడం గమనార్హం.

లేబర్ కోడ్‌ల ఆర్డినెన్స్‌ను ఉపసంహరించాలి

- మూడు వ్యవసాయ నల్ల చట్టాలు రద్దు చేయాలి
- 26 న జిల్లా కలెక్టర్ కార్యాలయం ధర్నా విజయవంతం చేయండి
- కేంద్ర కార్మిక రైతు సంఘాల పిలుపు
- మోడీ అధికార అహంకారాన్ని దించాలి
- కార్మిక కర్షక ఐక్యతను చాటాలి
- ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో సన్నాహక సమావేశం

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: కార్మిక కర్షక ద్రోహానికి పాల్పడుతూ. పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్న మోడీ సర్కార్ ను సాగనంపాలని - నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించే వరకు. మూడు వ్యవసాయ నల్ల చట్టాలు రద్దు చేసే వరకు దేశవ్యాప్త పోరాటాలకు శ్రీకారం చుట్టాలితిరుపతి బైరాగి పట్టడ లో గల ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో నవంబర్ 26వ తేదీన తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టాల్సిన ధర్నా కార్యక్రమం సన్నాహక సమావేశం జరిగింది ఈ సమావేశానికి ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షులు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షత వహించగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామానాయుడు సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జయచంద్ర సుబ్రహ్మణ్యం ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కేవై రాజా, ఎండి రవి, ఐ ఎఫ్ టి యు నాయకులు కుడుం విజయ్ కుమార్ లు ప్రసంగించారుఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడవ దపా అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను శరవేగంగా అమలుపరిచేందుకు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారని

2లో

పంచమీ తీర్థం

(మొదటి పేజీ తరువాయి) పారిశుద్ధ్య కార్మికుల సేవలను ఆయన అభినందించారు. శ్రీవారి కానుకలు అందజేత పంచమీ తీర్థం సందర్భంగా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి తరఫున అమ్మవారికి రూ.1.31 కోట్లు విలువైన 1.14 కిలోల బంగారు కమలముల హారం, వజ్రాల అడ్డిగ నగ, సారె ఊరేగింపుగా తీసుకువచ్చి శాస్త్రోక్తంగా సమర్పించారు. కనుల విందుగా పంచమీ తీర్థ మండపంలో అమ్మవారికి, చక్రత్తాళ్వార్‌కు నిర్వహించిన స్నపన తిరుమంజనం భక్తులకు ఆకట్టుకున్నది. పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనం వంటి ద్రవ్యాలతో విశేష అభిషేకం చేశారు. కుంకుమపువ్వు, డ్రైఫ్రూట్స్, రోజా పలుకులు, తులసిమాలలతో చేసిన అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఒక టన్ను పుష్పాలతో నిర్మించిన పుష్ప మండపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. మధ్యాహ్నం 12.10 నుండి 12.20 గంటల మధ్య చక్రస్నానం ఘనంగా జరిగింది. చక్రత్తాళ్వార్‌తో పాటు భారీ సంఖ్యలో భక్తులు పద్మపుష్కరిణిలో పుణ్యస్నానం చేశారు. ఉదయం పల్లకీ విహారం, సాయంత్రం బంగారు తిరుచ్చి వాహన సేవతో ఉత్సవాలు వైభవంగా కొనసాగాయి. రాత్రి 10 నుంచి 11 గంటల వరకు ధ్వజావరోహణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీ చిన్నజీయర్ స్వామి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, ఎక్స్ అఫిషియో మెంబర్, తుడా ఛైర్మన్ సి.దివాకర్ రెడ్డి, పలువురు బోర్డు సభ్యులు ఎన్. సదాశివరావు, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నరేష్ కుమార్, ఎం.శాంతారామ్, జానకి దేవి, అనుగోలు రంగశ్రీ, జేఈవో వి.వీరబ్రహ్మం, సివిఎస్వో కేవి. మురళీకృష్ణ, ఎస్పీ ఎల్ . సుబ్బరాయుడు, సిఈ సత్యనారాయణ, ఎఫ్ఏఅండ్ సీఏవో ఓ.బాలాజీ, డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ క్యాంపులో ఆరోగ్య అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - పుత్తూరు : పుత్తూరు మండలంలోని సిటిఆర్ నేత్తం గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరు ఎన్ఎస్ఎస్ విభాగం నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపులో మంగళవారం ఆరోగ్య అవగాహన ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీని ఉద్దేశించి మండల వైద్యాధికారి డాక్టర్ శోభన్ బాబు ఎయిడ్స్ వ్యాధి గురించి తెలియజేసి, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. తర్వాత డాక్టర్ మాట్లాడుతూ ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, ఊరిలో వర్షపు నీరు నిల్వ లేకుండా చూడాలని, అందరూ శారీరిక శ్రమ చేయాలని, పొగాకు మద్యపానం వంటి వాటికీ దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఆశా వర్కర్లు గ్రామంలో ఐరన్ మాత్రలను పంపిణీ చేశారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఆరోగ్యం గురించి ఇంటింటా సర్వే చేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ కే. శ్రీనివాసులు, వి. బాబురావు, ఆశా వర్కర్లు విద్య, అలిమేలు, కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

పాఠశాల సోషల్ ఆడిట్ పై శిక్షణ

విశాలాంధ్ర - పలమనేరు : పాఠశాల పనితీరు మూల్యాంకనంపై మంగళవారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. సోషల్ ఆడిట్, ఎఫ్ ఎల్ ఎన్ పై పలమనేరు డివిజన్ పరిధిలోని 10 మండలాల సి ఆర్ ఎం టి లకు నిర్వహించారు. ఎంఈఓ లీలరాణి రాణి మాట్లాడుతూ.. పాఠశాలలో ప్రభుత్వ కార్యక్రమాల అమలు, నిధులవినియోగం, మెటీరియల్ తనిఖీ చేసి యాప్లో నమోదుచేసే విధానాన్ని వివరించారు.

లేబర్ కోడ్‌ల ఆర్డినెన్స్‌ను ఉపసంహరించాలి

(మొదటి పేజీ తరువాయి) అందులో భాగంగా 2020 వ సంవత్సరంలో పార్లమెంట్ ఆమోదించిన 29 కార్మిక చట్టాలను రద్దుపరిచి నాలుగు లేబర్ కోడ్ లు తీసుకురావడం జరిగిందని వాటి అమలు పరిచే ధైర్యం లేక కేంద్ర కార్మిక సంఘాలు స్థానిక ఫెడరేషన్లు పెద్ద ఎత్తున ఈ లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా:5 సార్వత్రిక సమ్మెలు ఆందోళనలు నిరసనలు ప్రదర్శనలు చేపట్టడంతో భయపడిన బిజెపి సర్కార్ లేబర్ కోడ్ ల అమలు తాత్కాలికంగా ఆపుదల చేసిందని దేశంలో ఎన్నికలు పూర్తి అయిన తరువాత బీహార్ ఎన్నికల అనంతరం నవంబర్ 21వ తేదీన లేబర్ కోడ్ అమలు ఆర్డినెన్స్ తీసుకురావడం చాలా దుర్మార్గం అని అన్నారు బిహార్ ఎన్నికల తరువాత నరేంద్ర మోడీ సర్కార్ అహంకారం తలకెక్కిందని రాష్ట్రంలో చంద్రబాబు చంద్రబాబు కూటమి ప్రభుత్వం 8గంటల పని విధానాన్ని రద్దుపరిచి 10 గంటలకు పైగా పని చేయాలని. మహిళ కార్మికుల వద్ద రాత్రి షిఫ్టుల్లో పని చేయించుకోవచ్చు అని అసెంబ్లీలో తీర్మానం చేసిన తరువాత బీహార్ లో నితీష్ కుమార్ అధికారం చేపట్టిన అదే రోజు లేబర్ కోడ్‌ల ఆర్డినేషన్ తీసుకువచ్చి నేటి నుండి అమలులోకి వస్తాయి అని ప్రకటించడం చాలా దుర్మార్గమని అందుకే కేంద్ర కార్మిక సంఘాలు రైతు సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు అన్ని కలిసి దేశవ్యాప్తంగా ఈనెల 26వ తేదీన అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద పెద్ద ఎత్తున ధర్నా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చాయి అందులో భాగంగా తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం రైతాంగం వ్యవసాయ కార్మికులు ప్రజా సంఘాలు కదిలి పాల్గొనాలని వారు పిలుపునిచ్చారునరేంద్ర మోడీ సర్కార్ బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలతో కార్మిక హక్కులతో చెలగాటమాడటం చాలా దుర్మార్గమని అందుకే కేంద్ర కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చాయని వాటిని జయప్రదం చేయవలసిన బాధ్యత ప్రతి కార్మికులపై ఉందని అందుకు స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో కార్మిక వర్గం కథలాలని పోరాటాలకు పదులు పెట్టాలని పోరాటాలకు రూపకల్పన జరగాలని అప్పుడే నరేంద్ర మోడీ ప్రభుత్వం వెనకడుగు వేస్తుందని అందుకు కార్మిక కర్షక మేధావి వర్గం శ్రీకారం చుట్టాలి అని వారు అన్నారు 26వ తేదీ కలెక్టర్ కార్యాలయం తర్వాత కొనసాగింపు కార్యక్రమానికి జాతీయస్థాయిలో సమావేశమై కార్యక్రమాన్ని ప్రకటిస్తారని అవసరమైతే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సైతం సిద్ధం అవుతామని వారు హెచ్చరించారుఈ సన్నాహక సమావేశంలో సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు బుజ్జి మాధవ్ ఏఐటీయూసీ నాయకులు జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ శివకుమార్ సిపిఎం నగర కార్యదర్శి వేణుగోపాల్ నాయకులు శ్రీనివాసులు పురుషోత్తం రెడ్డి వెంకటేష్ సురేష్ బాబు లక్ష్మయ్య ఐఎఫ్టియు నాయకులు రంగన్న వెంకటసుబ్బయ్య ఏఐటీయూసీ నాయకులు లక్ష్మయ్య ముని కుమార్ శెట్టిపల్లి రవి బాబు తదితరులు పాల్గొన్నారు.

మారుతున్న ఆహార అలవాట్లకు తగ్గట్టు
పంట సాగు పద్ధతి మార్చుకోవాలి

- రైతన్న మీకోసం కార్యక్రమంలో వ్యవసాయ ఏవో మురళి

విశాలాంధ్ర- సత్యవేడు: సమాజంలో మారుతున్న ఆహార అలవాట్లకు తగ్గట్టు సాగు పద్ధతులను మార్చుకోవాలని సత్యవేడు వ్యవసాయ శాఖ ఏవో మురళి కోరారు. మంగళవారం కొల్లడం గ్రామంలో టిడిపి మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏవో మురళి మాట్లాడుతూ వ్యవసాయ సాగులో రైతులకు పంట మార్పిడి అవసరమన్నారు. రైతులు పండించే పంట దిగుబడులకు విలువ పెంచాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 38 ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు సీఐఐ సదస్సులో ఎంఓయు కుదుర్చుకున్నట్టు గుర్తు చేశారు. దాదాపు 13 వేల కోట్ల రూపాయల పెట్టుబడులతో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు అవుతుంది అన్నారు. ఇదేగాక డిమాండ్ ఆధారిత పంటలను సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. ముఖ్యంగా రాగి,జొన్న, కొర్రలు,సజ్జలు వంటివి సాగు చేయడంపై దృష్టి సారించాలన్నారు. ఇందుకు అవసరమైన ఆర్థిక సహకారం కూడా ప్రభుత్వం కల్పిస్తుంది అన్నారు. పంట సాగులో పెట్టుబడులను గణనీయంగా తగ్గించడానికి పకృతి వ్యవసాయంపై మొగ్గు చూపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం రైతన్న మీకోసం కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. తదనంతరం నీటి భద్రత, అగ్రిటెక్, పాడి రైతుల అవకాశాలు వంటి అంశాలపై వ్యవసాయ అసిస్టెంట్ మదన్మోహన్ రైతులకు వివరించారు. అనంతరం రైతన్న మీకోసం కరపత్రాలను ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులతో కలిసి అధికారులు ఆవిష్కరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సుందర్,పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ అధ్యక్షులు సక్కూరు ధనంజయ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాతకు తోడుగా రైతన్న మీకోసం టిడిపి

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీ యులైన పులివర్తి నాని ఆదేశాల మేరకు చంద్రగిరిలో రైతన్న - మీకోసం కార్యక్రమంలో భాగంగా చంద్రగిరి పంచాయతీ లో రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి రైతులకు ప్రకృతి సేద్యం అగ్రిటెక్ విధానాలతో లాభాలు రైతులకు వ్యవసాయ గిట్టుబాటు అయ్యేలా ఆధునిక పద్ధతుల ద్వారా పంటకు మరింత విలువజో డించేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఇంటింటికి వెళ్లి వివరించేందుకు రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్ర మాన్ని తెలుగు దేశం పార్టీ చంద్రగిరి పట్టణ అధ్యక్షులు సకూరు ధనంజయ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. శాస్త్రీయ వ్యవసాయంతో రైతుకు గిట్టుబాటు అవుతుంది ప్రకృతి సేద్యాన్ని మరింత ప్రోత్సహిస్తే భూసార రక్షణతో పాటు ఆరోగ్యం కూడా బాగుంటుంది రైతు బజారులోనూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తు లను మరింత ప్రమోట్ చేస్తుందని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం వ్యవసాయ రైతులకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, ఎఇఒ ఎస్.అమీర్, రాస్ శాస్త్రవేత్తలు మహేశ్వర్ రెడ్డి, హేమలత, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఆర్. ఈశ్వరి, వై. కవిత మరియు రైతులు కార్యక్రమంలోపాల్గొన్నారు.

పేదల సొంతింటి కల నెరవేర్చుతున్న కూటమి ప్రభుత్వం

- ఏఎంసీ ఛైర్మన్ జ్యోతి సుధాకర్ నాయుడు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: నిరుపేదల సొంతింటి కలను కూటమి ప్రభుత్వ నెరవేర్చుటకు చర్యలు చేపట్టిందని తెలుగుదేశం పార్టీ ఏఎంసీ ఛైర్మన్ జ్యోతి సుధాకర్ నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహ నిర్మాణ పథకంలో భాగంగా, మండలంలోని గృహాలు నిర్మించుకోలేని నిరుపేదలకు ప్రభుత్వం శుభవార్త అందించిందన్నారు. గృహ నిర్మాణానికి అర్హులైన పేదలు గృహాల మంజూరు కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 30వ తేదీని గడువుగా నిర్ణయించినట్లు ప్రకటించిందన్నారు. గత ప్రభుత్వం గృహ నిర్మాణానికి కేవలం రూ. 1,80,000 మాత్రమే అందించగా, ప్రస్తుత కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆ మొత్తాన్ని భారీగా పెంచినట్లు వారు పేర్కొన్నారు. నూతన విధానం ప్రకారం మంజూరయ్యే నిధుల వివరాలు గిరిజన లబ్ధిదారులకు: రూ. 2,75,000/- ఎస్సీ/ బీసీ లబ్ధిదారు లకు రూ. 2,50,000/-ఇతర కులాల లబ్ధిదారులకు రూ. 2,00,000/-?అర్హులైన వారు వెంటనే తమ పరిధిలోని గ్రామ సచివాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ కోసం కావలసిన పత్రాలు: ఉపాధి హామీ జాబ్ కార్డు,రేషన్ కార్డు,ఆధార్ కార్డు,బ్యాంక్ పాస్ బుక్మండలంలోని ఇల్లు లేని నిరుపేదలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గడువు ముగిసేలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

విద్యుత్ షాక్ గురై యజమాని మృతి

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలం సిరణంభూదురు గ్రామంలో నివసిస్తున్న మలైయన్(38) ఇంట్లోనే విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందారు. మంగళవారం ఉదయం ఈ ప్రమాదం సంభవించింది. వివరాలు ఇలా గ్రామానికి సమీప కాలనీలో దివంగత రామయన్ కుమారుడు మలై యన్ నివసిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉదయం 11 గంటల సమయంలో ఇంటి పనులు చేస్తూ కిటికీ ఇనుప గ్రిల్ ను తాగడంతో విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందారు. అయితే ఇంట్లో విద్యుత్తు వైర్లు ఇనుప గ్రిల్కు తాకడం వల్ల ఇంట్లో పూర్తిగా విద్యుత్ సరఫరా అయినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే విద్యుత్ ఘాతానికి గురైన మలైయన్ మృతి చెందినట్లు గ్రామస్తులు పలువురు పేర్కొన్నారు. మృతి చెందిన మలైయన్కు ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. మలైయన్ మృతి చెందడంతో కాలనీవాసులు శోకసముద్రంలో మునిగిపోయారు. మృతదేహాన్ని సత్యవేడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో వైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు.

పోటు కనుమ విరుపాచమ్మ దేవాలయానికి విరాళం

: ఎన్నారై శ్యామసుందర్రావు

విశాలాంధ్ర - పూతలపట్టు : పూతలపట్టు నియోజకవర్గం లోని పూతలపట్టు మండలం ఎగువ పోటుకనుమ దళితవాడ గ్రామంలో ఉన్న విరుపాచమ్మ దేవాలయానికి ,పోటుకనుమ చెందిన ఎన్నారై శ్యామ సుంద ర్రావు తన తండ్రి నాగరాజు నాయుడు చేతుల మీదగా విరుపాచమ్మ దేవాలయం నిర్మాణం కోసం మొదటిసారిగా దళితవాడ ప్రజలకు 50 వేల రూపాయలు అందించారు. ఈ సందర్భంగా శ్యామసుందర్ రావు మాట్లాడుతూ తన తండ్రి నాగ రాజు నాయుడు 45 సంవత్సరాల రాజకీయంలో ఎదగడానికి కారణం పోటు కనుమ దళిత ప్రజలే కారణమని ఆయన కొనియాడారు అనంతరం నాగరాజ్ నాయుడు మాట్లాడుతూ తన బాటలో తన కుమారులు కూడా ప్రజాసేవ చేయడంలో ముందుకొచ్చినందుకు సంతో షంగా ఉందని ఆయన కొనియాడారు. నన్ను ఆదరించిన విధంగానే నా కుమారుడిని కూడా పోటుకను దళితవాడ ప్రజలు ఆదరించాలని ఆయన కోరారు. ఆయన దళితవాడలోని అమ్మవారి ఆలయం వద్దకు కుటుంబ సమేతంగా సభ్యులతో విచ్చేసి ఆలయంలో అమ్మవారికి పూజలు చేసి ఆలయ అభివృద్ధికి 50 వేల రూపాయలు నగదును విరాళముగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాణిపాకం పాలక మండల సభ్యుడు ఊట్ల నాగరాజు నాయుడు,మాజీఎస్సీ సెల్ కన్వీనర్ సుబ్బరాజులు, హేమచంద్ర నాయుడు, రామయ్య ,సంజీవి, జగన్నాథం ,ప్రతాప్, రాఘవయ్య ,శరత్ బాబు, చంగల్రాయలు, దళిత ప్రజలు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీలు ప్రైయివేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు

విశాలాంధ్ర - పూతల పట్టు : పూతలపట్టు నియోజకవర్గం పూతలపట్టు మండలంలోని ఆ కనంబటు పంచాయతీ ఆకనంబట్టు పంచాయతీ సర్పంచ్ ఎంఎస్ మనీ వైస్ ఎంపీపీ ద్వారకనాథ్ రెడ్డిసీని యర్ వైసీపీ నాయకులు దయాసాగర్ రెడ్డి పంచాయతీలోని వైసీపీ నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి ప్రభుత్వ కాలేజీల ప్రైవేటు కరణ వ్యతిరేకంగా పంచాయతీలో కోటిసంతకాల కార్యక్రమము విజయవంతముగా చేయడం జరిగినది.

రాష్ట్ర స్థాయి క్రీడలకు 10మంది ఎంపిక కావడం గర్వకారణం :హెచ్.ఎం

విశాలాంధ్ర - కార్వేటినగరం: మండల పరిధిలోని డీ.ఎం.పురం జడ్పీ ఉన్నత పాఠశాల నుండి జిల్లా స్థాయిలో వివిధ క్రీడల్లో రాణించి 10మంది రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక కావడం గర్వకారణమని హెచ్.ఎం పి.నాదముని రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం పాఠశాల ఆవరణలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ త్యాగ రాజు,వైస్ చైర్మన్ సంధ్య శేఖర్‌ల ఆధ్వర్యం లో ప్రత్యేక కార్యక్రమ ఏర్పాటు చేశారు.సీనియర్ విభాగంలో రగ్బీ పోటీలకు సాయి కిరణ్ ,యామిని,ఇంద్రజ లు నెట్ బాల్ పోటీలకు వినాయక,పావని సాయి,నెట్ బాల్ పోటీలకు ఆకాష్,వెంకట సాయి,బేస్ బాల్ పోటీకి రమ్య,కీర్తన ఎంపికయ్యారని పీ.డీ కిషోర్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులందరూ గ్రామీణ స్థాయి రోజువారి కూలీలుగా ఉన్న తమ తల్లిదండ్రులకు జాతీయ స్థాయిలో పేరుతీసుకువస్తామని భవిష్యత్ క్రీడాకారులు తెలిపారు. కార్యక్రమం లో ఉపాద్యాయులు సరస్వతి,మాలతి, కలై వాణి, రవి బొజ్జా రాము,హరి, సుమతి, రాములు,రంజిత్ కుమార్ మరియు గ్రామస్థులు చంద్ర శేఖర్ లు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతలో మహిళలు కీలక పాత్ర

- కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: ఆర్థిక అక్షరాస్యత తో పాటు అభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర చాలా అవసరమని జాతీయ జెండర్ ప్రచార కార్యక్రమంలో భాగంగా కేంద్రమంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వెలుగు సమైక్య కార్యాలయంలో మంగళవారం జెండర్ వివక్షకు వ్యతిరేకంగా జాతీయ స్థాయి జెండర్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు అధిక సంఖ్యలో మహిళలు కేంద్ర మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మహిళలు ప్రసంగాన్ని ఆసక్తిగా గ్రహించారు. వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ చే 4.0 నయీ చేతన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏపియం మునెయ్య మాట్లాడుతూ డ్రగ్స్ కి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని, ఏ ఒక్క కుటుంబం లో కూడా యువత డ్రగ్స్ కి బానిస కాకూడదని దేశ భవిష్యత్తులో యువత కీలక భూమిక పోషించాలని వివరించారు డ్రగ్స్ కి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిసి లు వెంకటరత్నం, జీవ, సంఘ మిత్రలు మరియు సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది.

కుప్పంపల్లి కుప్పం మిట్ట గ్రామానికి స్మశానం ఏర్పాటుచేయాలి

– సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య డిమాండ్

విశాలాంధ్ర - వెంకటగిరి: మండల పరిధిలో ఉన్న కుప్పం పల్లి గ్రామానికి తక్షణమే స్మశానం స్థలం ఏర్పాటు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య నియోజకవర్గ కార్యదర్శి పి.బాలకృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కుప్పం పల్లి లో సిపిఐ శాఖ సమావేశం ముని కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, నియోజక వర్గం కార్యదర్శి పి. బాలకృష్ణయ్య మాట్లాడుతూ వెంకటగిరి మండలం కు కూత వేట దూరములో ఉన్న కుప్పంపల్లి పేదలకు వంద సంవత్సరాలు గా స్మశానం లేకపోవడం రెవెన్యూ అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టి వారికి చూపెట్టకపోవడం దారుణం అన్నారు వెంకటగిరి మండలం అమ్మ పాలెం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న కుప్పం పల్లి, కుప్పం పల్లి మిట్ట గ్రామంలో 250 కుటుంబాలు నివసిస్తున్నారని సుమారు 600 మంది ఓటర్లు ఉన్నారని, అనేక సంవత్సరాలుగా అర్జీలు సమర్పిస్తున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా సచిన శవాన్ని పూడ్చుకోవడానికి కాస్తంత జాగా చూపించండి అని పేదలు ఆవేదన చెందుతున్నారని అన్నారు. రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి కుప్పం పల్లి, కుప్పం మిట్ట గ్రామ ప్రజలకు స్మశానం చూపించకపోతే గ్రామ ప్రజలతో ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు ముని కృష్ణారెడ్డి ఏఐటీయూసీ నాయకులు మునీంద్ర చంద్ర , సుబ్బయ్య , సాయి, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు పూజలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరంలోనే శ్రీ గ్రామ దేవత బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పుష్పాలను అలంక రించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా గ్రామం లోని మహిళా భక్తులు పగల పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. పలువురు భక్తులు వేపాకు ఆలయ ప్రదక్షిణ చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కే ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కార్యదర్శి చంద్రశేఖర్, వివిధగ్రామాలనుండిభక్తులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం : టిడిపి

విశాలాంధ్ర - కార్వేటినగరం : రైతుల అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే సోదరులు వీఎం రాజా అన్నారు. మంగళవారం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని కెఎం పురం గ్రామంలో ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో జగన్ ఇల్లు ఎమ్మెల్యే అల్లాగుంట సింహం సూచనల మేరకు కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ శాఖ పథకాలను వివరించి రైతన్నల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతు వద్దకు నేరుగా వెళ్లి వారి యొక్క స్థితిగతులను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జనార్దన్ రాజు క్లస్టర్ ఇంచార్జ్ సోమశేఖర్ యాదవ్ రాజేంద్రరెడ్డి మాజీ ప్రధాన కార్యదర్శి హేమంత్ రెడ్డి ధనంజయరాజు గోపాల్ రాజు తలారి మునికృష్ణ మురళీమోహన్ సోము రాజా మునిరాజు బాలాజీ జనసేన పార్టీ నాయకులు సురేష్ విజయ్ కుమార్ రెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ దినోత్సవం

విశాలాంధ్ర - కార్వేటి నగరం: మండల పరిధిలోనే డిఎం పురం ఉన్నత పాఠశాలల్లో 77వ భారత రా జ్యాంగ దినోత్సవం పుస్తకం ఆకారంలో ప్రదర్శన చేస్తూ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్న డీ.ఎం.పురం ఉన్నత పాఠశాల విద్యార్థులు.

సుబ్రమణ్య స్వామి ఆలయంలో పూజలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరంలోని స్కంద పుష్కరిణి సమీప వద్ద ఉన్న కుమారగిరిపై శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఆలయానికి వివిధ గ్రామాల నుండి భక్తులు పాల్గొని మొక్కుబడ్లు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రామిశెట్టి రాజశేఖర్, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

చెకుముకి పోటీల్లో విజేతలుగా చెన్నూరు విద్యార్థులు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు జే.వి.వి. ఉపాధ్యక్షులు చెంచు నారాయణ, నాగరాజు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో తిరుపతి సైన్స్ సెంటర్లో జరిగిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ పరీక్షలలో చెన్నూరు బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు తరుణ్, ఆదిత్య, వహీద్ అహ్మద్ మొదటి బహుమతి గెలుచుకోవడం జరిగింది. జిల్లాస్థాయిలో మొదటి బహుమతి వచ్చిన విద్యార్థులను గూడూరు జనవిజ్ఞాన వేదిక సభ్యులు చెన్నూరు బాలుర స్కూల్ కి వెళ్లి వారికి బహుమతులు ప్రధానం చేసి టీచర్ల సమక్షంలో వారిని అభినందించడం జరిగింది. రాష్ట్రస్థాయి పరీక్షలలో కూడా మొదటి బహుమతి గెలవాలని కోరడం జరిగింది. అనంతరం విద్యార్థులు మొదటి బహుమతి వచ్చేలాగా కృషిచేసిన సైన్స్ టీచర్లను కూడా అభినందించి వారిని సన్మానించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో జే.వి.వి.గౌరవ అధ్యక్షుడు పురుషోత్తమరావు, చెంచు నారాయణ, నాగరాజు, ప్రభాకర్, స్కూల్ హెచ్ఎం బాలనాగమ్మ, వీరాస్వామి, చంద్రశ్రీ ,లోకేశ్వరి, శ్రీవాణి, సునీత, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు..

టౌన్ బ్యాంకు ఆధ్వర్యంలో సోలార్ సిస్టం

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు ఆధ్వర్యంలో సోలార్ సిస్టం అమలు చేయాలని నిర్ణయించినట్లు బ్యాంకు చైర్మన్ ఖాదర్ బాషా తెలిపారు. టౌన్ బ్యాంకు పాలక మండలి సమావేశం మంగళవారం జరిగింది. ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి సూచనల మేరకు సోలార్ సిస్టం విషయం అజెండాలో ప్రవేశ పెట్టి ఆమోదించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ గోవర్ధన్, డైరెక్టర్లు దొరబాబు, రాంబాబు, మురళి, ఆర్ముగం, కవిత, అనిల్, బాల్ రెడ్డి, సీవో ధనుంజయలు, సోలార్ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమగ్రాభివృద్ధి పొందుపరచాలి

– విద్యాశాఖ అధికారులు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: జాతీయ నూతన విద్యా విధానంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని కొలిచే ప్రత్యేక హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డును ప్రవేశపెట్టిందని మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులకు వివరించారు. మండలంలోని కాటూరు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టారు. ఈ సందర్భంగా మొదటి విద్యా శాఖ అధికారి కే రవీంద్రనాథ్, రెండవ మండల విద్యాశాఖ అధికారి ఆవల ముని సుబ్రహ్మణ్యం లు విద్యార్థుల సమగ్ర అభివృద్ధి పత్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యా యులతో వీరు మాట్లాడుతూ విద్యా విధానములో పెను మార్పులు చోటు చేసుకున్నాయి, ఇప్పటివరకు ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు సాధారణ ప్రోగ్రెస్ కార్డులు అందజేసేవారు, వారి మార్కులు వివరాలు మాత్రమే తెలియజేయడం జరుగుతుండేది, జాతీయ నూతన విద్యా విధానంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం విద్యా సమగ్ర అభివృద్ధిని కొలిచే ప్రత్యేక హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డును ప్రవేశపెట్టిందన్నారు. ఈ పత్రంలో విద్యార్థి జీవితంలోని విద్యావిషయక సూచిక, సామాజిక, మరియు వ్యక్తిగత అభివృద్ధిని, విద్యార్థి యొక్క సమగ్ర అభివృద్ధిని తెలియజేస్తుందన్నారు. ఈ నివేదిక కార్డ్ కేవలం గ్రేడ్‌లు మరియు సబ్జెక్ట్‌లలో పనితీరు విద్యార్థి వ్యక్తిగత అభివృద్ధి, సామాజిక నైపుణ్యాలు, భావోద్వేగ మేధస్సు మరియు నాయకత్వ సామర్థ్యాలను కూడా పొందుపరుస్తా రన్నారు. ప్రస్తుతం జాతీయ విద్యా విధానంలో నూతనమైన ప్రణాళికలు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ ఏడాది నుంచి కూటమి ప్రభుత్వం (హెచ్ పి సి) విధానాన్ని తీసుకొచ్చిందన్నారు. ఈ విధానం విద్యార్థి అభివృద్ధికి దోహదపడతాయని వివరించారు.

రోడ్డంతా గుంతలమయం వాహనచోధకులకు నరకం

విశాలాంధ్ర - యర్రవారిపాలెం : బోడెవాండ్లపల్లి, నెరబైలు రహదారి అధ్వానంగా మారింది. ఎటు చూసినా రోడ్డంతా గతుకులు గుంతల మయం. ఈ రోడ్డుపై రాత్రిల్లో వాహనాలు నడపాలంటే జనం భయపడుతున్నారు, చినుకు పడితే చాలు రోడ్డుపై ద్విచక్ర వాహనల్లో వెళ్ళాలంటే తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నట్లు వాహనచోధకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనం అదుపు తప్పిందా అంతే సంగతులు కాళ్లు, చేతులు విరిగి హాస్పటల్ పాలవడం ఖాయం అన్నారు. అంతేకాకుండా రోడ్డుకి ఇరువైపులా ముళ్ళపొదలు రోడ్డును ఆక్రమించడంతో వాహనాదారులకు ఎదురుగా వస్తున్న వాహనాలను క్రాస్ చేయడం ఇబ్బందిగా మారుతున్నట్లు స్థానికులు తెలియజేశారు. ఇదే రోడ్డుపై నిత్యం స్థానికులు తిరుగు తున్నప్పటికీ పిడికెడు మట్టి వేసి, గుంతలు పూడ్చిన పాపాన పోలేదు. సంబంధిత అధికారులు స్పందించి ముళ్ల పొదలను తొలగించి, రోడ్డును మరమ్మతు చేసి గుంతలను పూడ్చవలసిందిగా సమీపగ్రామాల ప్రజలు రోడ్డుపై తిరిగే వాహనప్రయాణికులు కోరుకుంటున్నారు.

మహిళ చట్టాల పై అవగాహన

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని డి.ఆర్.డబ్ల్యు మహిళా కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గూడూరు మండల న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో 7.వ అదనపు జిల్లా జడ్జి వెంకటనాగ పవన్ కుమార్ అధ్యక్షతన విద్యార్థినీలకు సమాజంలో స్త్రీ యొక్క ప్రాముఖ్యత గురించి, చట్టాలను గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ కౌన్సిల్ కోటేశ్వరరావు, అడ్వకెట్స్ అరవ పార్వతయ్య, మహబూబ్ భాష తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడపడం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కఠిన చర్యలు

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : శ్రీసిటీ డీఎస్పీ బీవీ శ్రీనివాసులు ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి హెచ్చరిక గౌరవనీయులైన తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు శ్రీ సిటీ, డిఎస్పి, బీవీ. శ్రీనివాసులు ఆధ్వర్యంలో శ్రీ సిటీ, ఇన్స్పెక్టర్, ఎం. శ్రీనివాసులు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్‌లో భాగంగా ఎస్సై పి. అరుణ్ కుమార్ రెడ్డి మరియు స్టాఫ్ ఎన్ఫోర్స్మెంట్ వర్క్ లో భాగంగా 3 డ్రంక్ అండ్ డ్రైవ్ విత్ ఎఫ్ఐఆర్, 8 డ్రంక్ అండ్ డ్రైవ్ విత్తౌట్ ఎఫ్ఐఆర్ మరియు 25 ఓపెన్ బూసింగ్ (బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించుట) కేసుల్లో ముద్దాయిలను ఈరోజు సత్యవేడు జడ్జి ముందు హాజరు పరిచినారు. ఈ కేసులో ముద్దాయిలకు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టిబడిన వారికి 10,000/- రూపాయలు మరియు ఓపెన్ బూజింగ్ (బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించడం) కేసుల్లో పట్టుబడిన వారికి 1000/- రూపాయలు జరిమానాగా సత్యవేడు జడ్జి విధించడం అయినది. మొత్తంగా 1,35,000/- జరిమానా విధించడం జరిగింది.

మార్పు కోసం ముందడుగుతో లింగ వివక్షత రూపు మాపాలి

– ఏపిఎమ్ టి. ధనంజయ రెడ్డి

విశాలాంధ్ర - పుత్తూరు/ నారాయణ వనం: ప్రతి మహిళా చైతన్యం "మార్పు కోసం ముందడుగు" తో మహిళా ఉద్యమంగా లింగ వివక్ష తను రూపుమాపాలని లని ఏ పి ఎమ్ టి. ధనంజయ రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ స్త్రీ హింసా వ్యతిరేక దినం సందర్భంగా నారాయణ వనం మహిళా సమైక్య ఆధ్వర్యంలో మంగళవారం మహిళా సదస్సు జరిగింది. ఈ సదస్సు లో ఏ పి ఎం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యుక్తంగా. ఎన్ ఆర్ ఎల్ ఎం నయా చేతన 4.ఓ జండర్ అదారిత వివక్షతకు వ్యతిరేకం గా నవంబర్ 25 వతేది నుండి 23 వ తేదీ వరకు జండర్ జాతీయ ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నాలుగు వారాల పాటు ఈ కార్యక్రమం థీమ్ వారీగా మొదటి వారంరోజులు ఆమె పనిచేయడం ద్వారా భారత దేశం అభివృద్ధి చెందుతుంది. రెండవ వారం అవకాశాలు సమానత్వానికి మార్గాలు సృష్టిస్తాయి స్త్రీలకు శ్వేక్ష లభిస్తే సమాజం అభివృద్ధి చెందుతుంది. మూడవ వారం భద్రమైన మార్గాలు అభివృద్ధికి శోఎ నాలు. నాలుగో వారం ఇంటి పని అందరి పని మరియు పని పెంచుకుందాం అభివృద్ధి సాధిద్దాం అనే అంశాలపై కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. జండర్ అసమానతలు, సమస్యలు ఎదుర్కొనే విదంగా మహిళలను చైతన్య పరిచేందుకు నిర్మాణాత్మక వ్యూహాలను సంఘం, గ్రామ సంఘం, మండల మహిళా సమాఖ్య లలో అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ సి. బేబీ రాణి మాట్లాడుతూ బాల్య వివాహాలు నిర్మూలన, పౌష్టిక ఆహారం ఆవశ్యకత తెలియజేసారు. కేంద్ర మంత్రి వర్యుల లైవ్ మీటింగ్ అందరూ వీక్షించారు ఎం ఎస్ కార్యాలయం నుండి బైపాస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టిన నినాదాలు చేస్తూ ప్రజలందరికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఏ పి ఎం డైరీ సుదర్శన్ రాజు, స్త్రీ నిధి మేనేజర్ ఎస్. అదిల్ బాషా, సి సి నాగేంద్రరావు, అరుణ్ కుమార్, నిమ్మి, రాజేశ్వరి ఎం ఎస్ అధ్య క్షులు పి.రామతులసి, అకౌంటెంట్ మల్లిక, అన్ని గ్రామ సంఘల అధ్యక్షులు పాల్గొన్నారు.

సహకార కేంద్ర బ్యాంక్ ద్వారా సులువుగా రుణాలు

సింగిల్ విండో చైర్ పర్సన్ : కె.సావిత్రి

విశాలాంధ్ర - పాకాల : జిల్లా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ద్వారా సులభంగా రుణాలను అందజేస్తున్నట్లు సింగిల్ విండో చైర్ పర్సన్ కృష్ణమనేని సావిత్రి తెలిపారు. మంగళవారం పాకాల మండలం లోని కావలి వారి పల్లి గ్రామంలో సావిత్రి ఆధ్వర్యంలో ఖాతా దారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో విరివిగా రుణాలు అందజేస్తున్నామన్నారు. సంఘము నందు రైతులు 300 రూపా యలు చెల్లించి సభ్యత్వము తీసుకుని సంఘంము ద్వారా అందిస్తున్న స్వల్పకాలిక, దీర్ఘకాలిక ఋణములు మరియు హౌసింగ్ రుణాలు పొంది తిరిగి సకాలం లో చెల్లించి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. అలాగే సంఘమును కూడా బలోపేతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో డి సి సి బి సూపర్వైజర్. దొరస్వామి, సి ఇ ఓ మురళి కృష్ణ, సర్పంచ్ చెంగ్రాయులు , సింగిల్ విండో సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.

హెచ్ పి గ్యాస్ ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలి

– సీపీఐ పట్టణ కార్యదర్శి బుర్ర మంజునాథ్

విశాలాంధ్ర - పలమనేరు : వినియోగ దారుల నుంచి సిలిండర్ ధర కంటే అదనంగా వసూలు చేస్తున్న గంగవరం మండలం హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలని సీపీఐ పట్టణ కార్యదర్శి బుర్ర మంజునాథ్ డిమాండ్ చేశారు. అందులో భాగంగా పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం నందు హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... గంగవరం మండలం సాయి గార్డెన్ వద్ద ఉన్న హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ దారులు సిలిండర్ ధర కంటే 33 రూపాయలు అధికంగా వసూలు చేస్తున్నారని వాపోయారు. సిలిండర్ బుక్ చేసుకున్న వారికి బిల్లులు ఇవ్వాల్సివున్న ఎక్కడా ఇవ్వటం లేదన్నారు. ఒకవేళ ఎవరైనా ప్రశ్నించిన వారికి మరుసటి నెల లో సిలిండర్ బుకింగ్ చేస్తే సిలిండర్ సరఫరా లో మరింత ఆలస్యం చేస్తూ ఇబ్బందులు గురిచేస్తున్నారని వాపోయారు. గత నెలలో గంగవరం మండలం ఎంఆర్ఓ కు లిఖిత పూర్వకంగా పిర్యాదు చేసిన పట్టించుకోలే దన్నారు. ఇక నైనా ఆర్ డి ఓ జోక్యం చేసుకుని వినియోగదారులకు నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

నేడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : కీర్తిశేషులు బందిలి బాలయ్య జ్ఞాపకార్థం బుధవారం ఉదయం 10 గంటలకు వరదయ్యపాలెం మండలం కంచరపాలెం గ్రామంలో నూతన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ హాజరుకానున్న వైయస్సార్సీపి ముఖ్య నేతలు మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి, తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి హాజరకానున్నారు. సత్యవేడు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నూక తోటి రాజేష్ ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించి ... గ్రామపంచాయతీ సర్పంచ్‌గా గ్రామాభివృద్ధికి తోడ్పాటుతో పాటు.. దళిత నాయకుడిగా పరిసర ప్రాంతం దళితుల సమస్యల పట్ల, సామాజిక ఇబ్బందుల పట్ల నిత్యం శ్రమించి, ప్రభుత్వం నుండి దళితులకు భూముల కేటాయించడంతోపాటు.. సత్యవేడు నియోజకవర్గంలో దళిత జాతికి ఒక ముఖ్య నాయకుడుగా నాయకత్వం వహించిన ధీరుడు.. అలాగే తన రాజకీయ ప్రస్థానంలో జిల్లాలోని గుర్తింపు కలిగిన రాజకీయ నాయకుడిగా ..నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఓ రాజకీయ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగిరాజకీయ శక్తిగా ఎదిగిన బాలయ్య.. అటు కాంగ్రెస్ పార్టీలో కీలక నాయకుడిగా.. ఇటు వైఎస్ఆర్సిపి ఆవిర్భావం నుండి ముఖ్య నాయకుడిగా సత్యవేడు నియోజకవర్గంలో కీలక నేతల్లో ఒకరిగా.. రాష్ట్రస్థాయి వైయస్సార్ సిపి ఎస్సి సెల్ కార్యదర్శిగా ఆయన రాజకీయ జీవితం.. నిజ జీవితం ముగిసింది. అలాంటి గొప్ప నాయకుడు.. మనసున్న మంచి మనిషి మనందరికీ దూరమై ఏడాది కాలం అవుతున్న సంద ర్భంగా.. ఈనెల 26న ఆయనకు ప్రథమ వర్ధంతి కార్యక్రమం వరదయ్యపాలెం మండలంలోని బాలయ్య స్వగ్రామం అయిన కంచరపాలెంలో.. ఆయన నివాసంలో జరిపేందుకు ఆయన కుటుంబ సభ్యులు నిశ్చయించారు. అంబే ద్కర్ వాదిగా.. ఆయన ఆశయాల కోసం పరితపించే మనస్తత్వం కలిగిన స్వర్గీయ బాలయ్య సత్యవేడు నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ సేవా సంఘం ఏర్పాటు చేసి తద్వారా మహానాయకుడు అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తమ ఆహ్వానాన్ని మన్నించి కీర్తి శేషులు బాలయ్య అభి మానులు, శ్రేయోభిలాషులు, బంధు మిత్రులు, నియోజకవర్గ ప్రజలు, స్థానిక కంచరపాలెం గ్రామస్తులు, అధికారులు, అనధికారులు, ఇతర స్నేహితులు, మిత్రులు, ప్రజలు, ప్రతి ఒక్కరూ.. హాజరై.. ప్రథమ వర్ధంతిని జరపాలని బాలయ్య కుటుంబ సభ్యులు కోరారు.

లేబర్ కోడ్‌ల రద్దు – మూడు వ్యవసాయ నల్ల చట్టాల రద్దుకు సిపిఐ సంపూర్ణ మద్దతు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: దేశవ్యాప్తంగా 26 న జరుగు తున్న కలెక్టర్ కార్యాలయాల ధర్నా విజయవంతం చేయండి సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలికేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని అలాగే మూడు వ్యవసాయ నల్ల చట్టాలు పూర్తిగా రద్దు చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు మరియు కిషాన్ సంయుక్త మోర్చా జాతీయ పిలుపులో భాగంగా ఈనెల 26వ తేదీన దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద జరుగుతున్న ధర్నా కార్యక్రమానికి సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి ఒక ప్రకటనలో తెలిపారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2020 పార్లమెంటులో ఆమోదించిన నాలుగు లేబర్ కోడ్ ల ను అమలు పరచకుండా దేశంలో ఎన్నికలు ఉన్నాయని కార్మిక వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని భయపడిన బిజెపి ఎన్నికల అయ్యేంతవరకు ఓపిక పట్టి బీహార్ ఎన్నికల తరువాత 2025 నవంబర్ 21వ తేదీన నేటి నుండి లేబర్ కోడ్ లు అమలులోకి వస్తాయని ఆర్డినెన్స్ విడుదల చేయడం చాలా దుర్మార్థమని అలాగే మూడు వ్యవసాయ నల్ల చట్టాల రద్దు కోసం ఢిల్లీ సరిహద్దుల్లో రైతాంగం సాగించిన పోరాటానికి తలొగ్గి రైతాంగానికి క్షమాపణ చెప్పి మూడు వ్యవసాయ నల్ల చట్టాలను ఉపసంహరించుకుంటామని నరేంద్ర మోడీ చేసిన వాగ్దానాన్ని విస్మరించి నల్ల చట్టాలను దొంగ దారిన అమలు చేస్తూ రైతాంగాన్ని మోసం చేస్తున్న నరేంద్ర మోడీ అధికార అహంకా రాన్ని దించేందుకు సాగిస్తున్న పోరాటానికి సిపిఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని26వ తేదీన కలెక్టర్ కార్యాలయాల వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి సిపిఐ శ్రేణులు కార్మిక వర్గాన్ని రైతాంగాన్ని సమీకరించి విజయవంతం చేయాలి అని ఆయన పిలుపునిచ్చారు.

ముఖ్యమంత్రికి వరసిద్ధి వినాయక స్వామి మెమోంటోని అందజేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పూతలపట్టు: వరసిద్ధి వినాయకస్వామి వారి తీర్థప్రసాదాలు, మొమెంటోని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ విజయవాడలోని ఆయన నివాసంలో అందజేశారు. అనంతరం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం పాలకమండలి నియామక పత్రాన్ని (జీవో) విజయవాడలోని సెక్రటేరియట్ నందు దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ హరి జవహర్‌లాల్ శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్‌కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి.హరిత, కాణిపాకం పాలకమండలి చైర్మన్ మణి నాయుడు, ఐరాల మండల కన్వీనర్ హరిబాబు నాయుడు, బంగారుపాలెం మండల కన్వీనర్ ధరణి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలకు సక్రమంగా సరుకులు అందడం లేదు

– సెక్టార్ సమావేశంలో పలువురు అంగన్వాడీ కార్యకర్తలు

విశాలాంధ్ర-సత్యవేడు: అంగన్వాడీ కేంద్రాలకు సక్రమంగా పౌష్టిక ఆహారానికి సంబం ధించిన సరుకులు అందడం లేదని తిరుపతి జిల్లా సత్యవేడు మండలంలోని పలువురు అంగనవాడి కార్యకర్తలు ఆరోపించారు.మంగళవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో సూపర్వైజర్ చెంచులక్ష్మి ఆధ్వర్యంలో సెక్టార్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలకు సరుకులు అందని పరిస్థితిని మండల అంగన్వాడీ కార్యకర్తల సంఘం నాయకురాలు నిర్మల లేవనెత్తారు.అంగన్వాడి కేంద్రాల్లో సరుకుల నిల్వ అనుసరి ంచి ప్రతినెల ఇండెంట్ పంపుతున్న ప్రయోజనం లేకపోయిందన్నారు.అంగన్వాడి కేంద్రాల్లోని పిల్లలకు,గర్భవతులకు,బాలింతల సంఖ్యకు తగ్గట్టు సరుకులు రావడం లేదన్నారు.ప్రధానంగా పిల్లలకు మధ్యాహ్న భోజనం సంబంధించి పప్పు,వం టనూనె,బియ్యం సరఫరా కావడం లేదన్నారు.లబ్ధిదారులకు తగ్గట్టు సరుకులు రాకపోవ డంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు.ఈ సమావేశంలో అంగన్వాడి కార్యకర్తలు అనిల,భువన,గౌరీ,నాగరాజి,భారతి తదితరులు పాల్గొన్నారు.

ఐటిఐలో వీధి దీపాలు ఏర్పాటు

విశాలాంధ్ర - కార్వేటినగరం: రాష్ట్ర ప్రభుత్వ విప్ గంగాధర నెల్లూరు నియోజక వర్గం శాసన సభ్యులు డాక్టర్ వి.ఎం.థామస్ ఆదేశాల మేరకు ఎం.ఎల్.ఏ. వ్యక్తిగత కార్యదర్శి చంద్ర సహకారంతో కార్వేటినగరం పట్టణం ఐ.టి. ఐ. కాలనీ నందు వీధి దీపాలు లేకుండా పాముల బెడదతో ఎంతో ఇబ్బంది పడుతున్న బీడీ కార్మికుల వినతి మేరకు ఒక కిలో మీటర్ వైర్ లాగి 10 వీధి దీపాలు వేయడం జరిగింది బీడీ కార్మికుల సమస్య పరిష్కరించిన డైనమిక్ ఎం.ఎల్.ఏ డాక్టర్ థామస్ ,అలాగే పి.ఏ.చంద్ర ,విద్యుత్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు ..కార్యక్రమంలో ముస్లిం సోదరులు యాకూబ్ ఖాన్,ఢంకా నియాజ్ బాషా,షేక్ సందాని,ఇర్ఫాన్ బాషా,మహిళలు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సిరిపురం హరి

విశాలాంధ్ర - పలమనేరు : ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శుల సంక్షేమ సంఘం (రెజి. నం. 298/2023) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పలమనేరు మండలం, సముద్రపల్లె గ్రామ పంచాయతీ కార్యదర్శి సిరిపురం హరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా హరి మాట్లాడుతూ"ఈ బాధ్యతకు ఎంపిక చేసిన రాష్ట్ర అధ్యక్షులు రమేష్ బాబు మరియు రాష్ట్ర కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.సంఘ అభివృద్ధి, పంచాయతీ కార్యదర్శుల సంక్షేమం కోసం త్రికరణ శుద్ధిగా పనిచేస్తానని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలమనేరు ఏపీఎన్జీజీవో సంఘం అధ్యక్షుడు ఆనంద బాబు వీరి ఎన్నికపై హర్షం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర స్థాయి బాధ్యతలు చేపట్టినందుకు అభినందనలు తెలిపారు.

నేడు స్కంద షష్టి వేడుకలు

విశాలాంధ్ర - చిట్టమూరు : మల్లాం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో నేడు బుధవారం వేడుకగా స్కంద షష్టి పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి పెంచల వరప్రసాద్ తెలిపారు.ఉదయం సుప్రభాత సేవ,అరుణోదయ కాలపూజ, మహన్యాస పారాయణం,ఏకాదశ రుద్రాభిషేకం,స్వామి 105 లీటర్ల ఆవు పాలతో స్వామివారి మూలా విరాట్ కు అభిషేకం,మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేయనున్నట్లు తెలియజేశారు.

డిసెంబరు 6న పలమనేరు బాలోత్సవం

విశాలాంధ్ర - గంగవరం : డిసెంబర్ 6వ తేదీ శనివారం పలమనేరు బాలోత్సవం నిర్వహిస్తున్నట్లు బాలోత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పి. తులసి నాథం నాయుడు, యుగంధర్ బాబు తెలిపారు దీనికి సంబంధించిన గోడపత్రికలను మంగళవారం కళామందిరంలో ఆవిష్కరించారు. ఫ్యాన్సీ డ్రెస్, శాస్త్రీయ నృత్యం, పద్యాలు చెప్పడం, ఉక్తలేఖనం, దేశభక్తి గీతాలాపన,జానపద గీతాలాపన, ఏకపాత్రాభినయం, జ్ఞాపకశక్తి ఆట, కథలు చెప్పడం, వార్తాపత్రిక పఠనం, వక్తృత్వము, గజిబిజి సరి చేద్దాం, తెలుగులోనే మాట్లాడుదాం,బొమ్మలు గీయడం, చదరంగం అంశాలలో నాలుగు విభాగాలుగా పోటీలు ఉంటా యన్నారు. పాఠశాలల నుండి మాత్రమే పేర్లు నమోదు చేసుకోవా లన్నారు. డిసెంబర్ ఒకటవ తేదీ లోపు పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు పేర్లను సమీకరించి తమకు అందించాలన్నారు.

ఘనంగా అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం

విశాలాంధ్ర - గంగవరం : పలమనేరు మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీ వావిలి ఆదినారాయణ ఆదేశాలు మేరకు గంగవరం మండల వెలుగు ఆఫీస్ ముందు అంతర్జాతీయ స్త్రీ హింసా వ్యతిరేక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో పలమనేరు అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎల్. భాస్కర్ మాట్లాడుతూ.. ఈరోజు యొక్క ప్రత్యేకత ఏమిటంటే మహిళలపై జరుగుతున్న అత్యాచారం, లైంగిక వేధింపులు మరియు అడుగడుగున అవమానాలు అన్నింటిని అరికడదాం అని తెలిపారు. మనకు బ్రతుకు నిచ్చే స్త్రీని గౌరవంగా బ్రతకనిద్దాం అని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ కృష్ణమూర్తి, సీనియర్ అడ్వకేట్ ఆరిపుల్లఖాన్, వెలుగు గ్రూపు క్యాంప్ క్లర్కులు బాబు, ఆశ, వెలుగు గ్రూపు సభ్యులు,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు .

కూటమి ప్రభుత్వంతోనే రైతులకు మేలు

అన్నదాతలకు ముఖ్యమంత్రి సందేశం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి, ఏర్పేడు మండలాల్లో మంగళవారం రైతులతో టీడీపీ నాయకులు మమేకమయ్యారు. ముఖ్యమంత్రి సూచించిన ఐదు అంశాల గురించి రైతులకు వివరించారు. టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవారెడ్డి ఏర్పేడు మండలంలోని మన్న సముద్రం, మేర్లపాక, కందాడు గ్రామాల్లో పర్యటించారు. సీఎం చంద్రబాబు నాయుడు సూచించిన నీటి సభ్యత, లాభసాటి పంటలు, ప్రభుత్వ మద్దతు తదితర అంశాల గురించి రైతులకు వివరించారు. ప్రజల కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు మహేష్ రెడ్డి, పార్టీ నాయకులు రమణ, కృష్ణవేణి, మునెయ్య, జిల్లా పశు వైద్య శాఖ అధికారి డాక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి మండలం రాచగున్నేరి, తొండమాన్ పురం గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు చెంచయ్యనాయుడు పాల్గొన్నారు. రైతులకు యూరియా అందజేశారు. ముఖ్యమంత్రి ప్రకటించిన ఐదు సూత్రాల గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, పార్టీ నాయకులు హరి, రమేష్ పాల్గొన్నారు.

ఎన్జీవో సంఘం అధ్యక్షురాలుగా భువనేశ్వరి

విశాలాంధ్ర - బంగారుపాళ్యం: ఎన్జీవో సంఘం బంగారు పాల్యం తాలూకా యూనిట్ అధ్యక్షురాలుగా భువనేశ్వరి ఎన్నికయింది. ఆ సంఘం జిల్లా అధ్యక్షులు రాఘవులు, ఎలక్షన్ ఆఫీసర్ బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో మంగళవారం కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. సహా అధ్యక్షుడుగా లోహిత్ , చెగలరా యల్ కార్యదర్శిగా విక్రమ్, ఉపాధ్య క్షులుగా సుబ్రహ్మణ్యం రెడ్డి, వాణి,నాగేంద్ర నాయక్ ,వెంకటేష్ ప్రవీణ్,జాయింట్ సెక్రె టరీగా మునీంద్రరాజు,రోజారమణి,వినయ్ కుమార్ , గోవింద రాజులు, కోశాధికారిగా కవిత ప్రియ దర్శిని లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



మల్లాం సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో విశేష పూజలు

విశాలాంధ్ర - చిట్టమూరు : మండల పరిధిలోని మల్లాం గ్రామంలో స్వయంబువుగా వెలసినవున్న శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం విశేష పూజలు నిర్వహిం చారు.ఉదయం స్వామివారికి మహన్యాసపూర్వ రుద్రాభిషేకం, ఆవుపాలతో అభిషేకించి చందనాలంకరణ గావించారు.కుజదోషం ఉన్నవారు ఆలయంలో నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.సాయంత్రం పల్లకీ సేవ చేపట్టారు.

మౌనం వీడండి, మార్పును ప్రారంభించండి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : మహిళలపై హింస నిర్మూలన అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని, శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం విమెన్స్ స్టడీస్ విభాగం తరఫున డా.పద్మావతి,డా.నీరజ తిరుపతి రూరల్ మండలం పేరూరు పంచాయతీలో మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విభాగ అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు మహిళలు ఎదుర్కొనే భౌతిక, మానసిక, ఆర్థిక, సామాజిక హింస రూపాలను వివరిం చారు. మహిళల భద్రత, చట్టపరమైన రక్షణలు, అత్యవసర హెల్ప్‌లైన్ నెంబర్లు 100, 181, 1091 వంటి సేవలపై మహిళలకు సమాచారాన్ని అందించారు.ఈ ఏడాది ఐక్యరాజ్యసమితి థీమ్‌కు అనుగుణంగా, డిజిటల్ ప్రపంచంలో పెరుగుతున్న సైబర్‌హెరాస్మెంట్, సైబర్‌స్టాకింగ్, బెదిరింపులు, డీప్‌ఫేక్‌లు వంటి టెక్నాలజీ ఆధారిత హింసపై మహిళలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో తిరుపతి రూరల్ డి.ఆర్.డి.ఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ నాగేశ్వరరావు, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్లు రమేష్, వాహిని భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

మత్తుపదార్థాల జోలికెళ్లద్దు.. భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు : సిఐ

విశాలాంధ్ర - వీ.కోట: మత్తు పదార్థాల జోలికెళ్లి ఆరోగ్యంతో పాటు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని స్థానిక అర్బన్ సిఐ సోమశేఖర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈగల్ క్లబ్ సంస్థ ఆధ్వర్యంలో డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో యువత సాధించాల్సిన విజయాలను వదిలేసి కాలేజీ దశ నుండే చెడు అలవాట్లు పెంచుకుంటున్నారని అందులో ముఖ్యంగా మత్తు పదార్థాల బారిన పడి ఒళ్లు గుల్ల చేసుకోవడంతో పాటు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని ఇది మంచిది కాదని సూచించారు. ఒక వేళ సిగరెట్లు, గంజాయి, మద్యం సేవించే ఇలాంటి చెడు అలవాట్లు ఉన్న వాళ్ల స్నేహాన్ని వీడి చదువుపై ఏకాగ్రత పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణా రెడ్డి, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఉర్దూ పాఠశాలలను తనిఖీ చేసిన డిఐవో

విశాలాంధ్ర - వి. కోట: మండలంలోని ఉర్దూ ప్రైమరీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లను డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ సాబ్జు సాహెబ్ మంగళవారం తనిఖీ చేశారు. వి. కోట ఉర్దూ ఉన్నత పాఠశాలకు తనిఖీల నిమిత్తం వచ్చిన ఆయన పదవ తరగతి పరీక్షలకు హాజరు కానున్న విద్యార్థులనుద్దేశించి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు తేవడానికి ఎలా చదవాలో సూచనలు సలహాలు ఇచ్చారు. ఆ మేరకు విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచడానికి ఉపాధ్యాయులు బోధించాల్సిన పాఠ్యాంశాలపై చర్చించారు. కొంగాటంలోని పాఠశాలలను పరిశీలన నిమిత్తం వెళ్లారు.

గంగమ్మ గుడి కి ఆర్యవైశ్యల విరాళం

విశాలాంధ్ర-తిరుపతి : తాతయ్యగుంట గంగమ్మ ఆలయానికి ఆర్యవైశ్య సంఘం ఆరు లక్షల వెయ్యిన్ని నూటపద హారు రూపాయలు విరాళం అందిం చింది. మంగళవారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చేతుల మీదుగా పాలకమండలి చైర్మన్ మహేష్ యాదవ్ కు చెక్కును ఆర్యవైశ్య సంఘం నేతలు దిండుకుర్తి నరసింహులు అందించారు. అమ్మవారి ఆలయ విస్తరణ కోసం స్థలం కొనుగోలుకు తమ ఆర్యవైశ్య సంఘం తమ వంతుగా ఆరు లక్షల విరాళం అందించిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. దానగుణంలో ఆర్యవైశ్యులు అందరికన్నా ముందు నిలుస్తారని ఆయన చెప్పారు. గతంలోనూ గంగమ్మ ఆలయం కుంభాభిషేకం సమయంలో శిఖరాన్ని బంగారుతాపడం చేసే అదృష్టం తమ సంఘానికి కలిగిందని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దిండుకుర్తి నరసింహులు తెలిపారు. వాసవీ మాత ఆశీస్సులతో గంగమ్మ ఆలయ అభివృద్ధికి తమవంతు సాయం భవిష్యత్ లోనూ అందిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతరాజా రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు సుకుమార్, రమేష్, శ్రీరాములు, సురేష్, మధుసూదన్, రామ్మూర్తి, రమేష్ ,సందీప్ , చంద్రశేఖర్, సుష్మ, శేఖర్ ,శ్రీదేవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సివిల్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు ప్రభుత్వ ఉచిత శిక్షణ కోసం గిరిజన సంక్షేమ శాఖ ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోందని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఒక ప్రకటన తెలిపారు. జిల్లాకు చెందిన ఎస్టీ వర్గానికి చెందిన, డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు దరఖాస్తుతో పాటు ఫోటో, విద్య, కులం, ఆదాయ ధృవీకరణ పత్రాలు, ఆధార్, పాన్ కార్డ్ జిరాక్స్ కాపీలను జతచేయాలని, కుటుంబ వార్షిక ఆదాయం రూ. 8 లక్షల లోపు ఉండాలని తెలిపారు. 100 సీట్లు కేటాయించగా విజయవాడ 40, తిరుపతి 40, విశాఖపట్నం 20 సీట్లుగా ఏర్పాటు చేశారని, దరఖాస్తుల సమర్పణకు చివరి తేది ఈ నెల 26 చివరి గడువు అని తెలిపారు. హాల్‌టికెట్లు 27 నుంచి లభిస్తాయని, ఈ నెల 30న స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించి ఎంపిక చేస్తారు.

పొలం బాట పట్టిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర -చిత్తూరు : చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పొలం బాట పట్టారు. రైతన్నా మీ కోసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం చిత్తూరు రూరల్ మండలం పాలూరు గ్రామపంచాయతీ, పొలం తోపు గ్రామంలో పర్యటించి రైతులతో ముచ్చటించారు. పొలం గట్లపై నడుస్తూ రైతులతో మాట్లాడారు. అన్నదాత సుఖీభవ డబ్బులు వచ్చాయాఅని ఆరా తీశారు. డబ్బులు అందాయని రైతులు సంతోషంగా సమాధానం చెప్పడంతో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంచి పాలన అందిస్తున్నారని. మంచి ప్రభుత్వంలో అందరికీ మంచే జరుగుతుందని ఎమ్మెల్యే చెప్పారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిందన్నారు. ఇప్పటికే సూపర్ సిక్స్ హామీలను అమలు చేసి చరిత్ర సృష్టించారని. సూపర్ సిక్స్ హామీల ద్వారా కుటుంబానికి రూ.3 లక్షల వరకు లబ్ధి చేకూరిందన్నారు. దేశానికి రైతులే వెన్నుముక లాంటి వారని. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందినా. అందరి ఆహార అవసరాలు తీర్చేది రైతులేనన్నారు. అందుకే కూటమి ప్రభుత్వంలో రైతులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. అనంతరం గ్రామంలో తిరిగి రైతన్నా మీ కోసం కరపత్రాలను, ముఖ్యమంత్రి సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ

వెంకటేష్ యాదవ్, వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ, హార్టికల్చర్ డీడీ మధుసూదన్ రెడ్డి, డీపీఎం వాసు, ఏఎంసీ కార్యదర్శి ఇందుమతి, ఏడీ ఉమ, ఎంపీడీవో శ్రీనివాసులు, ఏవో వేణుపాల్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనురాధ, నాయకులు రఘు, మోహన్ రాజ్, శశికర్ బాబు, శ్యామ్, గిరి, తెదేపా మండల, గ్రామ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.

టీబీ వ్యాధి గ్రస్తులకు నిత్యావసర సరుకుల పంపిణీ

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్వర్యంలో మంగళవారం ఉదయం రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో టీ బి వ్యాధి గ్రస్థులకు నిత్యావసర వస్తువులు మరియు పౌష్టికాహారం కిట్లను అందజేయడం జరిగింది.తిరుపతి జిల్లా వైద్యధికారి డా.బాల కృష్ణ నాయక్ ముఖ్య అతిధి గా పాల్గొని రోగులకు కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతా టీబి వ్యాధిగ్రస్థులకు నిత్యావసర వస్తువులు, పౌష్టికహారం కిట్లను ఆషా సంస్థ అందచేయడం నిజంగా అభినందనీయ్యం అన్నారు. ముందు రోగులకు మా వంతు సహాయ సహకారాలు అందుస్తానని తెలియపరచారు. ఈ కార్యక్రమం లో ప్రాథమిక ఆరోగ్య విద్యాధికారి డా.చక్రపాణి కామరాజు, టీబీ సూపర్వైసర్ సుమశ్రీ లక్ష్మి మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇలాగైతే ఫలితం పదిలం..తెలుగు ప్రశ్నావళి పంపిణి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలకమైన మలుపు. ప్రస్తుతం పరీక్షల సరళలో వస్తున్న మార్పులు పై అవగాహన పెంచుకొని గరిష్ట మార్కులు సాధించడానికి విద్యార్థులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది, దానికి తగిన ప్రణాళికతో పాఠ్యాంశాలను అధ్యయనం చేసుకొనుటకు ఉపాధ్యాయులు అందించే మెలకువలు నిపుణులు సూచనలు తీసుకుంటే పది ఫలితం పదిలపరుచుకోవడానికి వంద రోజులు ప్రణాళికకు సన్నద్ధం కావడానికి మండలంలోని కల్లివెట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మంగళవారం ప్రధానోపాధ్యాయురాలు వాణి చేతుల మీదుగా %జూ% తెలుగు ప్రశ్నాపత్రం మెటీరియల్ ను విద్యార్థులకు ఉచితంగా తెలుగు ఉపాధ్యాయుడు యువ శ్రీ మురళి అందించారు. ఈ సందర్భంగా యువ శ్రీ మురళి మాట్లాడుతూ మార్చి 16 నుండి జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధన కోసం ఈ ఏడాది స్వల్ప మార్పులు, చేర్పులు మారిన తెలుగు ప్రశ్నపత్రం ఆధారంగా తాము రూపొందించిన మెటీరియల్ విద్యార్థులకు సౌకర్యార్థం సామర్థ్యాల ఆధారంగా, సులభమైన, సరళమైన రీతిలో తెలుగులో ఎక్కువ మార్కులు సాధించడానికి తెలుగు ప్రశ్నావళి ప్రత్యేక స్టడీ మెటీరియల్ అన్ని స్థాయిల విద్యార్థులను పరిగణలోకి తీసుకొని రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్ బాబు, లక్ష్మయ్య, దాసు, సుజన, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పురపాలన శాఖ ప్రాంతీయ సంచాలకున్ని కలిసిన పుత్తూరు కమిషనర్



విశాలాంధ్ర - వడమాలపేట : అనంతపురం పురపరిపాలన శాఖ ప్రాంతీయ సంచాలకులు ఆర్. నాగరాజుని పుత్తూరు పురపాలక సంఘ కమిషనర్ డి.వి. నాగేశ్వర్ రావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పుత్తూరు పురపాలక సంఘ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రజావసరాల సదుపాయాల పెంపు, పట్టణ శుభ్రత మౌలిక వసతుల పురోగతి వంటి అంశాలపై కమిషనర్ అందజేశారు. అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేసే దిశగా చర్చలు జరిపారు.

కబడ్డీ పోటీల్లో,చిత్తూరు జిల్లా పేరు నిలబెట్టిన బాలికలు

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలంలోని కబడ్డీ పోటీలు జిల్లా మండలం పేరు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చిన బాలికలు కర్నూలు జిల్లా జోహార్ పూర్ వేదిక అండర్ 17 రాష్ట్రస్థాయి కబాడీ పోటీలలో బాలికల జట్టు విజేతగా నిలిచి మూడు సంవత్సరాలు వరుసగా హ్యాట్రిక్ సాధించిన జట్టుగా నిలవడం గమనార్హం.బాలుర జట్టు నాలుగో స్థానంలో నిలిచారు. ఈ బాలికల జట్టులో చౌడేపల్లి మండలానికి సంబంధించి (వివిధ కాలేజీలు పాఠశాలలకు) ఆరుగురు క్రీడాకారులు ఉండడం విశేషం.. అక్కడ జరిగినటువంటి జాతీయస్థాయి పోటీలకు మన చిత్తూరు జిల్లా బాలికల జట్టు నుంచి ఎం లికిత, పల్లవి, బి పి లోహిత, మెయిన్ 12 మెంబర్స్ లోను. ఎం సునీత స్టాండ్ బై గాను సెలెక్ట్ అవ్వడం జరిగింది. విజేత చెట్టు ప్లేయర్స్ ని ఈరోజు పుదిపట్ల పాఠశాల వేదికగా ప్లేయర్స్ అందరికి అభినంద సభ ఏర్పాటు చేసి సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమానికి పుదీపట్ల పాఠశాల ప్రధానోపాధ్యారాలు పద్మజా అధ్యక్షత వహించారు.. విజయవాణి సంస్థల అధినేత నాయిని చంద్రశేఖర్ మూర్తి గారు ముఖ్యఅతిథిగా విచ్చేయడం జరిగింది నాయిని చంద్రశేఖర్ మూర్తి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఒక్కసారి విజేతగా నిలవడమే గొప్ప అనుకుంటే అలాంటిది వరుసగా మూడు సార్లు(హ్యాట్రిక్) మన జిల్లా నే మొదటి స్థానంలో నిలబెట్టినటువంటి వారిని ప్రశంసలతో కొనియాడారు రామచంద్ర మధు , మల్లి రెడ్డి, రాంబాబు, మనీ, అలాగే జిల్లాలోని సీనియర్ కబాడీ క్రీడాకారులు, కబాడీ కోచ్ లు, కబాడీ ప్రియులు, మండలంలోని వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలాగే జిల్లాలోని పి.డి,పి ఈ టి లు పాల్గొని క్రీడాకారులని అభినందించడం జరిగిందని ఆ పాఠశాల పీడీ వెంకటేశ్వర్లు వ్ పిడి రాజేంద్ర తెలియజేశారు.

సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన టిడిపి నేతలు

విశాలాంధ్ర - రామకుప్పం : తిమ్మసముద్రం కాలనీ వద్ద డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఆవరణలో నూతనంగా సిమెంటు రోడ్డు నిర్మానానికి పీఎంకే ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, మండల టీడీపీ అధ్యక్షుడు వెంకటరమణ చేతుల మీదుగా భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు కుప్పం నియోజకవర్గంలోని పాఠశాల, కళాశాల విద్యార్థులు అదేవిధంగా గురుకుల కళాశాల లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతులు కల్పించి బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదిగేవిధంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి, ఆనంద రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ భార్గవి చిన్నికృష్ణ, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులుచలపతి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సీతాపతి, గ్రంథాల యల సంస్థ డైరెక్టర్ మునస్వామి,రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, సింగిల్ విండో చైర్మన్ మహ్మద్ రఫీ, మైనారిటీ వింగ్ అధ్యక్షుడు ఆదిల్ బాషా, ఐటీడిపి మండల అధ్యక్షుడు సురేష్, మైనారిటీ వింగ్ చాంద్ బాషా, మంజునాథ్ , దితరులు పాల్గొన్నారు.

మీసేవ సూర్యకుమార్‌కు గౌరవ డాక్టరేట్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం ముత్యాలమ్మగుడివీధిలో మీసేవ నిర్వాహకులు సూర్యకుమార్ కు అంతర్జాతీయ మానవ హక్కుల రక్షణ కమిషన్, అమెరికన్ విశ్వవిద్యాలయం వారు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. విశాఖలోని పార్క్ ఫంక్షన్ హాలులో సోమవారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయనకు ఈ డాక్టరేట్ అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమెరికన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొతిమా మధుకృష్ణన్, అమెరికన్ యూనివర్సిటీ డైరెక్టర్ జాకబ్, అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ జాతీయ అధ్యక్షుడు ముజీబ్, విశాఖపట్నం 3వ పట్టణ పోలీసు స్టేషను ఎస్ఐ షరీఫ్ హాజరయ్యారు. డాక్టరేట్ అందుకున్న సూర్యకుమార్‌ను పలువురు అభినందించారు.

టిడిపి నాయకులపై కేసు కొట్టివేత

విశాలాంధ్ర - పాకాల : గత వైసిపి ప్రభుత్వ హయాంలో పాకాల మండలంలోని16 మంది టీడీపీ నాయకులపై నమోదైన కేసును పాకాల మెజిస్ట్రేట్ మంగళవారం కొట్టివేశారు. 2021 సంవత్సరం అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటంతో ముద్రించిన ఫ్లెక్సీలను దహనం చేశారంటూ టిడిపి మండల కన్వీనర్ నాగరాజు నాయుడు నాయకులు కే. సావిత్రి, అరుణ విజయలక్ష్మి ,బాల నగేష్ , రావిళ్ళ మోహన్ , డి మోహన్, ప్రసాద్ రావు, జియావుద్దీన్,షాజహాన్ బాషాలతో సహా 16 మంది పై అప్పటి ఎస్ ఐ రాజశేఖర్ కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసు కు సంబంధించి సరైన సాక్ష్యాదారాలు లేకపోవడంతో పాకాల ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ పూర్ణిమాదేవి మంగళవారం కేసును కొట్టివేశారు.

సిపిఐ వంద సంవత్సరాల వేడుకలను జయప్రదం చేయాలి

మండలసమితి సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్. ప్రభాకర్

విశాలాంధ్ర-చిల్లకూరు: భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల వేడుకలకు భారీ సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చీపినేటి ప్రభాకర్ మంగళవారం నెలబల్లి-రెట్టపల్లి గ్రామంలో నిర్వహించిన చిల్లకూరు మండలసమితి సమావేశంలో పిలుపునిచ్చారు. నెలబల్లి-రెట్టపల్లి గ్రామ శాఖ కార్యదర్శి చెన్నూరు రఘురామయ్య అధ్యక్షతన మండల సమితి సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా తిరుపతి జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ప్రభాకర్ మాట్లాడుతూ సిపిఐ శతజయంతి వేడుకలు తెలంగాణ రాష్ట్రం, ఖమ్మం నగరంలో డిసెంబర్ 26 వ తేదీన ధూం ధాంగా నిర్వహించాలని సిపిఐ అగ్ర నేతలు నిర్ణయం తీసుకున్నారు నవంబరు 29 వ తేదీన ఒకరోజు సిపిఐ కార్యకర్తల రాజకీయ శిక్షణ తరగతులను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. జిల్లా సిపిఐ కార్యదర్శి మురళి, రైతుసంఘం జిల్లా భాధ్యులు రామానాయుడు హాజరు అయ్యే అవకాశం ఉందని అన్నారు. ఈ సమావేశంలో బాలిపాక గోపాల్, అద్దంకి వెంకటేశ్వర్లు, కన్నా తులసి దాసు మరియు మహిళా నాయకురాలు అన్నపూర్ణమ్మ పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణపై కార్యక్రమం

విశాలాంధ్ర -పూతలపట్టు: మంగళవారం నాడు ప్రిన్సిపాల్ కె. బే బీశ్వర్ రెడ్డి, ఆధ్వర్యంలో మత్తు పదార్థాల దుర్వినియోగం బాలల హక్కుల పరిరక్షణ పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బేబీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బాల్యం యుక్త వయసులో విద్యార్థులు చెడు అలవాట్లకు, మత్తు పదార్థాల బారిన పడకుండా తీసుకో వాల్సిన జాగ్రత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం లీగల్ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, ఏ.ఎస్ఐ ఎం. శ్రీనివాసులు, సోషల్ వర్కర్ మురళి, మహిళా పోలీస్ రాజేశ్వరి, వెల్ఫేర్ అసిస్టెంట్ పార్థసారథి,అధ్యాపక సిబ్బంది, బాటని జిలెక్చరర్ సుస్మిత, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన వ్యక్తి మృతి

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: మండలంలోని మోతరంగనపల్లి వద్ద ఆర్టీసీ బస్సు, ద్విచక్ర వాహనం ఢీకొని ఇద్దరు వ్యక్తులు కుమార్, అరుణాచలం మరణించగా , మరోక వ్యక్తి దేసయ్య తీవ్రంగా గాయాలతో ఆసుపత్రిలో చేరగా వైద్య సేవలు పొందుతూ మరణించారు. ఈనెల 22న మండలంలోని మోతరంగనపల్లి దగ్గర కోటాగరం దళితవాడకు చెందిన గ్రీన్ అంబాసిడర్ గా పనిచేస్తున్న దేసయ్య (55) రోడ్ ప్రమాదంలో తీవ్రగాయాలపాలైతే కుటుంబ సభ్యులు ఆరోజు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి తీవ్రం కావడంతో తర్వాత తిరుపతి రుయాలో చేర్పించగా చికిత్స పొందుతూ దేసయ్య మంగళవారం మృతి చెందారని బంధువులు తెలిపారు.

వ్యవసాయానికి పూర్వవైభవం-అన్నదాతకు ఆనందం

రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి

విశాలాంధ్ర - పెద్దపంజాణి : వ్యవసాయానికి పూర్వ వైభవం తీసుకొచ్చి అన్నదాతల కళ్ళలో ఆనందం నింపడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పలమనేర్ శాసనసభ్యులు అమరనాథరెడ్డి పేర్కొన్నారు పెద్దపంజాణి మండలం లోని శివాడి గ్రామంలో జరిగిన రైతన్న కోసం- ఇది మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతన్నల ఇంటింటికి వెళ్లి అన్నదాత సుఖీభవ మరియు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై కరపత్రాలను అందించడంతో పాటు రైతుల అభిప్రాయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ అన్నదాతల కోసం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మరో వినూత్న కార్యక్రమం చేపట్టిందన్నారు. కార్యక్రమం ఆరంభం నుంచి చివరిదాకా రైతులు పెద్ద ఎత్తున ఆయనకు ఘనస్వాగతం తెలియజేసి అడుగడుగునా సన్మానించారు ఈ కార్యక్రమంలో పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న,సర్పంచ్ లలితమ్మ గిరి తహసిల్దార్ హనుమంతు ఎంపీడీవో బాలాజీ ఏవో హేమలత కూటమి నాయకులు విజయ భాస్కర్ రెడ్డి ఆనంద్ చలపతి మురహరి రెడ్డి శ్రీరాములు పసుపులేటి దిలీప్ బాలరాజు ఎం.నాగరాజు నంద గోపాల్ జ్ఞానేంద్రలతో పాటు నాగిరెడ్డి ముబారక్ మురళీ తదితరులున్నారు.

గృహప్రవేశ వేడుకలలో పెద్దిరెడ్డి

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలంలోని కొత్త గుబలవారిపల్లి నందు వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకుడు వెంకట్ రెడ్డి కుమారుడు ఈశ్వరయ్య, నూతనంగా గృహ ప్రవేశం లో పాల్గొన్నారు వెంకటరెడ్డి దంపతులను ఎమ్మెల్యే శాలవాతో సత్కరించారు, వైఎస్ ఆర్ పార్టీ మండల అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి ఉపాధ్యక్షుడు వెంకటరమణ వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి, సర్పంచుల అధ్యక్షులు కృష్ణారెడ్డి, రాష్ట్ర విద్యార్థి విభాగ కార్యదర్శి కళ్యాణ్ భరత్, మార్కెట్ బాలాజీ, ఓబులేసు కరణం వారి పల్లి గిరి చిట్టిరెడ్డిపల్లి కృష్ణప్ప శెట్టి పేట శంకరప్ప,అధిక సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యారు.

బహిరంగ వేలంపాట వాయిదా

విశాలాంధ్ర - కోట : కోట మండలం గూడలి గ్రామంలోని సంగమేశ్వర స్వామి ఆలయానికి చెందిన కళ్యాణ మండపం వద్ద వివాహం జరుపుకునేవారికీ అవసరమైన హైరర్స్,ఫ్లవర్ డెకరేషన్ ఏర్పాటు చేసేందుకు సంబంధించి బహిరంగ వేలంపాట బుధవారం ఎండోమెంట్ ఈఓ పెంచల వరప్రసాద్ నిర్వహించారు. వేలం పాటలో పాల్గొనేందుకు ఎవరు ముందుకు రాలేదు.దీంతో వచ్చే నెల మూడో తేదీకి వేలం పాటను వాయిదా వేస్తున్నట్లు ఈ.ఓ ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కార్తీక్ స్వామి, టీడీపీనాయకులు పల్లెమల్లువెంకటకృష్ణారెడ్డి,తదితకెలె పాల్గొన్నారు.

స్త్రీల హక్కుల పరిరక్షణపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర - సూళ్లూరు పేట: సూళ్లూరుపేటలోని తాసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో మంగళ వారం అంతర్జాతీయ జండర్ అధారిత హింస వ్యతిరేక దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూళ్లూరుపేట తాసిల్దార్ గోపీనాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీలు అనేక సామాజిక ఆర్థిక రాజకీయం విద్యాపరంగా సమస్యలు ఎదుర్కొంటున్నారని ప్రతి మహిళ స్త్రీల హక్కు లు పరిరక్షణ వాటిపై అవగాహన కలిగి ఉండాలని తాసిల్దార్ పి.గోపీనాథ్ రెడ్డి అన్నారు. ఎంపీడీవో మురళీకృష్ణ, ఏపీఎం ప్రస న్న కుమారిల ఆధ్వర్యంలో సీసీలు, వివోఏలు ,సంఘ బంధం స భ్యుల చేత ప్రతిజ్ఞ చేయించారు.

దేవిశ్రీ హంతకులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - పలమనేరు :కర్నాటక రాష్ట్రం బెంగళూరు పట్టణం నందు బిబిఎం చదువుతున్న దేవిశ్రీ అంతకులను కఠినంగా శిక్షించాలని కోరుతూ ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ, మరియు జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో సంయుక్తంగా మంగళవారం పలమనేర్ పట్ట ణంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో, నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆనంద అమానుల్లా, మున స్వామి, చిన్న, నంజుండప్ప, శ్రీదేవి, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ కరీంకు ఘనంగా సన్మానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: టీడీపీ మైనార్టీ విభాగం పట్టణ అధ్యక్షులు అబ్దుల్ కరీంను మంగళవారం హిందుస్థాన్ సిమెంట్స్ అధినేత, మాజీ కౌన్సిలర్ జానీ భాషా కుమారులు షేక్ ఇలియాజ్ బాబు, రఫీ, అబ్దుల్ హమీద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆయనను దుశ్శాలువతో కప్పి శుభాకాంక్షలు తెలియచేశారు. అబ్దుల్ కరీంకు పట్టణ అధ్యక్ష పదవి ఇచ్చిన ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుదీర్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ ఖాదర్ బాషా, మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ డీవీ నారాయణ, జిలానీ బాషా, బషీర్, అస్మత్, సాజిద్, ముజీబ్, చాంద్ భాయ్, గగన్, ఆరిఫ్, జాకీర్, రహీమ్, అర్షద్, పాండు, రాము, వరుణ్, కృష్ణ, అడ్వకేట్ ప్రభాకర్, అబ్దుల్, లైటింగ్ ఖాదర్ పాల్గొన్నారు.

రైతుల మంచి కోరే ప్రభుత్వం

విశాలాంధ్ర - గుడిపాల : రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతుల మంచి కోరే ప్రభుత్వ మని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. మంగళవారం సాయంత్రం గుడిపాల మండలం బొమ్మ సముద్రం గ్రామంలో నిర్వహించిన "రైతన్నా మీ కోసం" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం వ్యవసాయాన్ని, రైతాంగాన్ని పూర్తిగా విస్మరించిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతుల అన్ని విధాలుగా ఆదుకుంటూ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేలా కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ర్యూనీ వెంకటేష్ యాదవ్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, సింగల్ విండో ప్రెసిడెంట్ ప్రతాప్ నాయుడు, ఎమ్మార్వో శ్రీనివాసులు, ఏవో సంగీత, నాయకులు బాలాజీ నాయుడు, సుమతి, సుబ్బరాయుడు, ధనసింగ్, బాలసుబ్రమణ్యం, తెదేపా గ్రామ, మండల కమిటీల సభ్యులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కైలాస గిరుల మీదుగా దక్షిణ రింగ్ రోడ్డు అవసరం

-ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో ట్రాఫిక్ క్రమబద్దీకరించడానికి కైలాసగిరుల మీదుగా దక్షిణ రింగ్ రోడ్డు అవసరమని శాసనమండలి సభ్యురాలు కావలి గ్రీష్మ అభిప్రాయపడ్డారు. తన తల్లి, మాజీ స్పీకరు ప్రతిభా భారతితో కలసి సోమవారం ఆమె శ్రీకాళహస్తీశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం హోటల్ ఎంజిఎం గ్రాండ్ లో బస చేశారు. ఈ సందర్భంగా ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లిఖార్జుననాయుడు, డైరెక్టరు గుడ్లూరు మయూర్ కలసి శ్రీకాళహస్తి ట్రాఫిక్ సమస్య వివరించారు. ఈ సందర్భంగా కావలి గ్రీష్మ మాట్లాడుతూ. శ్రీకాళహస్తిలో ట్రాఫిక్, పార్కింగ్ సమస్య ఉందని.. ఇందుకు పరిష్కారంగా కైలాసగిరుల మీదుగా దక్షిణ రింగు రోడ్డు నిర్మించవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కావలి గ్రీష్మ భర్త శ్రీనివాస్, విష్ణు పాల్గొన్నారు.

వెటరన్ జర్నలిస్ట్స్ అందరికీ శాశ్వత అక్రిడేషన్ మంజూరు చేయాలి

నెలకు రూ.20 వేలు పెన్షన్ అందజేయాలి

- ఉమ్మడి చిత్తూరు జిల్లా అసోసియేషన్ కార్యవర్గం తీర్మానం..

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: రాష్ట్రంలో వెటరన్ జర్నలిస్టులందరికీ నిబంధనలు సడలించి,శాశ్వత అక్రిడి టేషన్ మంజూరు చేసేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసికోవాలని,ఏపీ వెటరన్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం నిర్మానించింది. మంగళవారం తిరుపతి పిల్ల పాలెం గ్రంథాలయంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా వెటరన్ జర్నలిస్ట్‌ల సర్వసభ్య సమావేశం ఎం. నరేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రధాన వక్తగా పాల్గొన్న సీనియర్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ టి.జనార్ధన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 19 రాష్ట్రాలు సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పిస్తున్నాయని తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణా లలో నేటికీ మంజూరు చేయకపోవడం శోచనీయమని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో 65 లక్షల మందికి పైగా ప్రజలకు సామాజిక భద్రత క్రింద నెలవారి రూ.3000 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తున్న నేపధ్యం లో 300 మంది జర్నలిస్టులకు రూ. 60 లక్షలు కేటాయించక పోవడం బాధాకరం మన్నారు.. ప్రభుత్వం సీనియర్ జర్నలిస్టుల పట్ల ఉదారంగా వ్యవహరించాలని అక్రిడేషన్ మంజూరులో ఉన్న సాంకేతిక సమస్యలు సత్వరం తొలగించి ప్రతి జర్నలిస్టులకు శాశ్వత అక్రిడేషన్ మంజూరు చేయాలని పేర్కొన్నారు. గతంలో లాగా ప్రభుత్వ ప్రకటనల నుండి జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ కు సెస్ వసూలు చేసి శాశ్వత సంక్షేమనిధిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న వర్కింగ్ జర్నలిస్టు మెడి క్లెయిమ్ ను కనీసం 5 లక్షలకు పెంచాలని ఆయన కోరారు..సీనియర్ జర్నలిస్ట్ జి. శ్రీధర్ మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వెటరన్ జర్నలిస్ట్ ల కోసం శాశ్వత సంక్షేమనిధి ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అనంతరం సమావేశం 9 మంది తో నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది. కమిటీ:గౌరవ అధ్యక్షులు. జి శ్రీధర్. వర్కింగ్ ప్రెసిడెంట్ . డా. టి.జనార్ధన్ అధ్యక్షులు ... ఎం నరేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి .కె. చంద్రశేఖర్ కోశాధికారి.. ఎన్. వరదరాజులు ఉపాధ్యక్షులు .పి. వి. రవి కుమార్ సహాయ కార్యదర్శి. ఎమ్మెస్ రెడ్డి కార్యవర్గ సభ్యులుగా ఎస్.రమేష్ కుమార్ ఎ.రాఘవ శర్మలు ఎన్నిక కాబడ్డారు..

పంచమీ తీర్థం నాడు 1.50 లక్షల మందికి అన్నప్రసాదాలు, అల్పాహారం

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి పంచమితీర్థ మహోత్సవం సందర్భంగా టిటిడి అన్నప్రసాద విభాగం ఆధ్వర్యంలో 1.50 లక్షల మంది భక్తులకు అన్నప్రసాదాలు, అల్పాహారం అందించారు. టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆదేశాల మేరకు టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం పర్యవేక్షణలో అన్నప్రసాదం విభాగం అధికారులు ప్రతి భక్తుడికి అన్నప్రసాదాలు అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టారు.భక్తుల సౌకర్యార్థం 160 కౌంటర్లలో తోళ్లప్ప గార్డెన్స్‌లో 50, జిల్లా పరిషత్ హైస్కూల్ వద్ద 40, శ్రీ అయ్యప్పస్వామివారి ఆలయం వద్ద 50, పూడి వద్ద 20 అన్నప్రసాదం కౌంటర్లలో 24వ తేదీ రాత్రి నుండి 25వ తేదీ ఉదయం, మధ్యాహ్నం వరకు కదంబం, చక్కెర పొంగలి, దద్దోజనం, పులిహోర, ఉదయం ఉప్మా, పొంగలిని విరివిగా అందజేశారు. పంచమి తీర్థం కోసం శ్రీ పద్మావతీ అన్నప్రసాద కేంద్రం, శ్రీనివాసం కాంప్లెక్స్, టిటిడి పరిపాలనా భవనంలోని ఎంప్లాయిస్ క్యాంటిన్ ల నుండి 13 బాయిలర్స్ ద్వారా వంటలను తయారు చేసి హోల్డింగ్ పాయింట్లు, గ్యాలరీలు, క్యూలైన్లు, భక్తులు అధికంగా ఉండే కూడళ్ల వద్ద పంపిణీ చేశారు. వంటలలో నాణ్యత, రుచి, శుచి మరింత మెరుగ్గా ఉండేందుకు జీడిపప్పు, నెయ్యిని అదనంగా ఉపయోగించారు.1.25 లక్షల మందికి బాదంపాలుపంచమి తీర్థం సందర్భంగా అన్నప్రసాదాలతో పాటు 1.25 లక్షల మందికి బాదంపాలు, లక్ష మందికి బిస్కెట్ ప్యాకెట్లు, 30వేల మందికి మజ్జిగ, 30 వేల మందికి సుండలను అందించారు. భక్తులకు సకాలంలో అన్నప్రసాదాలను అందించేందుకు 900 మంది శ్రీవారి సేవకులు, 100 ఎన్. ఎస్. ఎస్. విద్యార్థులు, 200 మంది అన్నప్రసాదం సిబ్బంది, 500 మంది ఎఫ్.ఎం.ఎస్ సిబ్బంది సేవలు అందించారు.దాదాపు 1.50 లక్షల తాగునీటి బాటిళ్ల పంపిణీపంచమితీర్థం సందర్భంగా విచ్చేసిన లక్షలాది మంది భక్తులకు టిటిడి ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో దాదాపు 1.50 లక్షల తాగునీటి బాటిళ్లు పంపిణీ చేశారు. ఆలయం, పుష్కరిణి పరిసరాల్లో ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి పరిశుభ్రంగా ఉంచారు. భక్తుల సౌకర్యార్థం 300 శాశ్వత, తాత్కాలిక, మొబైల్ మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాల్లో రోజుకు 300 మంది, పంచమితీర్థం రోజున 600 మంది పారిశుధ్య సిబ్బంది సేవలందించారు. టిటిడి ఆరోగ్యశాఖ అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

జిల్లాలో 15,74,979 మంది ఓటర్లు

- క్లెయిమ్‌ల పరిష్కారంలో జిల్లాకు మొదటి స్థానం

- డిఆర్ఓ కె.మోహన్ కుమార్

విశాలాంధ్ర –చిత్తూరు: భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు క్లెయిమ్ ల పరిష్కారం వేగవంతంగా చేయడం జరుగుతున్నదని డి ఆర్ ఓ కె. మోహన్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని డిఆర్ఓ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో డిఆర్ఓ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ –2026 లో భాగంగా పోలింగ్ స్టేషన్ ల రేషనలైజేషన్ కు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో 1776 పోలింగ్ స్టేషన్‌లు ఉండగా వీటిలో 11 పోలింగ్ స్టేషన్ లను పాత భవనాలు, కూలిపోయిన భవనాల నుండి కొత్త భవనాలకు మార్పు చేయగా మరో 68 పోలింగ్ స్టేషన్ ల పేర్ల మార్పు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 1200 మందికి మించి ఉన్న పోలింగ్ స్టేషన్ ల పరిధిలో అదనంగా పోలింగ్ స్టేషన్‌ల ఏర్పాటు చేయడం జరిగిందని, భౌగోళిక పరిస్థితులు దృష్టి కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు ఏర్పాటు చేయడం వంటి అంశాలపై చర్చించారు. జిల్లాలో ప్రస్తుతం 15,74,979 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఓటర్ జాబితా సవరణలో భాగంగా క్లెయిమ్‌ల పరిష్కారంలో రాష్ట్రంలో జిల్లా ప్రథమ స్థానంలో ఉందని, నియోజకవర్గ పరిధిలో ఎప్పటికప్పుడు క్లెయిమ్ ల పరిష్కారం జరుగుతుందని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2002 ఓటర్ల జాబితా ప్రకారం త్వరలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించడం జరుగుతుందని, తెలి పారు.ఈ సమావేశంలో చిత్తూరు, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ రాజేంద్ర, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి వి. సురేంద్ర కుమార్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి కల్లూరి బాలసుబ్ర మణ్యం, బహుజన్ సమాజ్ పార్టీ ప్రతినిధి సురేంద్ర బాబు, బిజెపి ప్రతినిధి అట్లూరి శ్రీనివాసులు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి పరదేశి, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ప్రతినిధి వాడ గంగరాజు, వై ఎస్ ఆర్ సి పి ప్రతినిధి ఉదయ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మామిడి రైతులకు కేజీకి రూ.12 ఎప్పుడిస్తారో చెప్పండి

- కలెక్టర్లకు, ఎమ్మెల్యేలకు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏ.రామానాయుడు డిమాండ్

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 40,000 మావిడి రైతులు మామిడి పంట ఫ్యాక్టరీలకు తోలడం జరిగింది. రైతు సంఘాల ఆందోళన ఫలితంగా మామిడి రైతులకు గిట్టుబాటు ధర కావాలని డిమాండ్ చేస్తే అప్పుడు ప్రభుత్వం అధికారులు రైతులతో ఫ్యాక్టరీ యాజమాన్యంతో చర్చలు జరిపి ప్రభుత్వం నాలుగు రూపా యలు కేజీకి ఇస్తామని ఎనిమిది రూపాయలు ఫ్యాక్టరీ యాజమాన్యం చెల్లిస్తుందని మొత్తం కేజీకి 12 రూపాయలు ఆరు రీతులకు చెల్లిస్తా మని ప్రభుత్వం ప్రకటన చేసింది. ఇప్పటివరకు రైతులకు ఎనిమిది రూపాయలు ఇవ్వలేదు. ఇది ఎవరి వైఫల్యం ఎమ్మెల్యేలు కలెక్టరు మంత్రి అచ్చం నాయుడు ఇచ్చిన వాగ్దానం ఏమైంది రైతులకు 8 రూపాయలు ఇస్తారా ఇవ్వరా ఎమ్మెల్యేలు కలెక్టర్ సమాధానం చెప్పాలన్నారు. ప్రభుత్వం నాలుగు రూపాయలు రైతులకు జమ చేసింది మిగిలిన ఎనిమిది రూపాయలు ఫ్యాక్టరీ యాజమాన్యం ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తూ నాలుగు రూపాయలు ఐదు రూపాయ లు ఆ లెక్కన ఇస్తామని రైతులని బెదిరిస్తున్నారన్నారు. ఏ ఫ్యాక్టరీ యాజమాన్యం రైతుకు మామిడి రైతులకు ఒక కేజీకి 8 రూపాయలు ఇవ్వని ఫ్యాక్టరీలను ఎందుకు సీజ్ చేయలేదు లైసెన్స్ ఎందుకు రద్దు చేయలేదు వారి పైన చట్ట పరమైన చర్యలు ఎందుకు తీసుకోలేదు కలెక్టర్ సమాధానం చెప్పాలని ప్రభుత్వం నిన్నటి దినం నుంచి రైతుల దగ్గరికి ప్రభుత్వ అధికారులు ఎమ్మెల్యేలు పోతున్నారు వారు బాగు చేస్తామని చెప్తున్నారు మీరు బాగు చేసే తర్వాత ఫస్ట్ రైతులకు ఇవ్వాల్సిన బకాయిలను ఇప్పించండి.

పేద ప్రజలతో చెలగాటమాడుతున్న రుయా హాస్పిటల్ అధికారులు

- పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించాలి
- అన్ని రకాల మందులు ఉచితంగా ఇవ్వాలి
- హాస్పటల్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలి
- సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్ డిమాండ్

విశాలాంధ్ర– తిరుపతి : రాయలసీమకే తలమానికమైన తిరుపతి రుయా హాస్పిటల్ లో పేద పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించి మౌలిక సదు పాయాలు కల్పించాలని సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్ డిమాండ్ చేశారు. ఈరోజు ఉదయం 10 గంటలకు రుయా హాస్పిటల్ మెయిన్ బిల్డింగ్ వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్ మాట్లాడుతూ పేరుకు మాత్రమే రాయలసీమకే తలమాని కమైన రుయా హాస్పిటల్ అని చెప్పుకుంటున్నామ తప్ప అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతూ నిరుపేదలైన పేషంట్లతో చెలగాటమాడుతున్నారని వాపోయారు. రుయా హాస్పిటల్ కి రావాలంటేనే ప్రజలందరూ భయభ్రాంతులకు గురయ్యే పరిస్థితి ఏర్పడిందని, ఎమర్జెన్సీ కి వెళితే ఒక్కొక్క బెడ్ పై ఇద్దరు ముగ్గురుని పండుకోబెట్టి వైద్యం చేసే పరిస్థితి ఏర్పడిందని, వార్డలకు తరలించాలంటే స్ట్రక్చర్స్ గాని వీల్ చైర్స్ గాని లేవని, రక్త పరీక్షల కోసం వేల రూపాయల ఖర్చు పెట్టుకుని బయట ల్యాబ్స్ లో చేసుకునే పరిస్థితి ఏర్పడిందని, అన్ని రకాల మందులు కూడా రోగులకు అందడం లేదని కొన్ని రకాల మందులను వేల రూపాయల ఖర్చుపెట్టి ప్రైవేట్ మెడికల్ స్టోర్స్ లో కొనుక్కోవడం జరుగుతుందని వాపోయారు. గతంలో సిపిఐ ఆధ్వర్యంలో చిన్న పిల్లల వార్డుల ఓపి ఇవ్వాలని పోరాటం చేస్తే నామ్కే వాస్తు పది రోజులు ఇచ్చి ఆపేసారని దీనివలన చిన్న పిల్లల తల్లులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు, ఏడు నెలల్లో డెలివరీ అయిన బిడ్డలను చిన్నపిల్లల హాస్పిటల్ లో ఇంకుబేషన్లో పెట్టడా నికి వస్తే పిల్లలను మాత్రం అడ్మిషన్ చేసుకొని బాలింతలను రోడ్లమీద పడుకునే పరిస్థితి ఉన్నదని దీనివల్ల బాలింతల కూడా అనారోగ్య పరిస్థితికి రుయా హాస్పిటల్ అధికారులు తీసుకొ స్తున్నారని దుయ్యబట్టారు. రుయా హాస్పిటల్ లో పేద రోగులతో విద్యార్థులు ప్రాక్టీస్ చేస్తున్నారు తప్ప వైద్యం అందించడంలో పూర్తి నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. రుయా హాస్పిటల్ ఎమర్జెన్సీ ని సిమ్స్ తరహాలో నిర్వహించాలని అనేక సార్లు చెప్పిన అధికారులు నిమ్మక నిరీక్షణ వ్యవహరిస్తున్నారు తప్ప పరిష్కారం చేయడంలో పూర్తి వైఫల్యం చెందారని అన్నారు. ఆరోగ్య శాఖామంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్ తప్పుడు ప్రకటనలు చేసి పేద ప్రజలను మోసం చేస్తున్నారు తప్ప వైద్యం అందించడంలో పూర్తి వైఫల్యం చెందారని వాపో యారు. రుయా హాస్పిటల్ లో నెలకొన్న సమస్యలు పరిష్కారం చేయకపోతే డిసెంబర్ ఒకటవ తేదీ నుండి సిపిఐ ఆధ్వర్యంలో రుయా హాస్పిటల్ గేటు వద్ద నిరవధిక నిరాహార దీక్షలు చేపడతా మని హెచ్చరించారు. అనం తరం హాస్పటల్ సూపర్డెంట్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి బండి చలపతి, నగర కార్యవర్గ సభ్యులు ఎన్ మంజుల, రత్నమ్మ, పద్మనాభ రెడ్డి, ప్రవీణ్, రామకృష్ణ, విక్రమ్, విజయ,అలివేలమ్మ,హరిత, పార్వతి, వాణి ,మునీశ్వర్ పాల్గొన్నారు.